# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## రాజన్న ఆలయం భక్తజన సంద్రం



2లో...

# గల్ఫ్ దేశాలలో కార్మికుల అవస్థలు

**గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది కార్మికులు**

**కార్మికులకు కరువైన సామాజిక భద్రత**

**ఇమిగ్రేషన్ యాక్ట్ 1983ను ఆధునీకరించాలి**

**విద్యాసంస్థలలో గల్ఫ్ కార్మిక పిల్లలకు ఉచిత అనుమతులు, రాయితీలు అమలు చేయాలి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను, భార్య పిల్లలను వదిలి నాలుగు రాళ్లు సంపాదిస్తామని గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులు అనేక అవస్థలు పడుతూ దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారు. అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులు ఏజెంట్లు మోసాలు చేయడంతో పాటు గల్ఫ్ దేశాలలో లక్షల మంది కార్మికులకు సరైన పనులు దొరకక.. దొరికిన పనిలో కంపెనీలు వేతనాలు సక్రమంగా ఇవ్వక వసతులు లేక, అనారోగ్యాల పాలవుతున్నారు. అంతేకాక అనేక మంది మృతి చెందినా కంపెనీలు ఇచ్చే, బెనిఫిట్స్ నిబంధన ప్రకారం ఇవ్వడం లేదు. మృతి చెందిన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడంలో కూడా అనేక ఇబ్బందులు పడుతున్న ఆయా కుటుంబాల ఆవేదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తుతున్నాయని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని వలస కార్మిక కుటుంబాలు ఆవేదన చెందుతున్నారు.

2 లో..





2లో...

## ప్రధాని మోడీ నాయకత్వంలో అగ్ర దేశాల సరసన భారత్

**కేంద్రంలో మరోసారి మోడీ ప్రధాని కావాల్సిన అవసరముంది**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**విజయవంతంగా మూడవ రోజు ప్రజాహిత యాత్ర**

వేములవాడ, ప్రభాతవార్త: ప్రధాని మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో అగ్ర దేశాల సరసన భారత్ నిలుస్తోందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర మూడవ రోజు వేములవాడ పట్టణంలో కొనసాగింది. ఉదయం వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాల్లో ప్రజాహిత యాత్ర చేసిన బండి సంజయ్ సాయంత్రం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు వేములవాడ పట్టణంలో కొనసాగించారు. రాజన్న ఆలయం వద్దకు రాగానే జైశ్రీరాం... భారత్ మాతాకీ జై... జై మోదీ... జైజై బండి సంజయ్ అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బండి సంజయ్‌కు అపూర్వ స్వాగతం పలికారు.

## మానసిక దివ్యాంగుల పిల్లల అభివృద్ధికి తగిన సహాయ సహకారాలను అందిస్తా



**మానసిక దివ్యాంగులకు అంకితభావంతో సేవ చేస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు**

**వారధి సంస్థ నుండి దివ్యాంగుల పాఠశాలకు రూ.6 లక్షల విలువ గల 120 బెడ్స్ అందజేత**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త: మానసిక దివ్యాంగ పిల్లల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని కరీంనగర్ జిల్లా స్వతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసకి దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

వివరాలు 2 లో..

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



2లో...

# గల్ఫ్ దేశాలలో కార్మికుల అవస్థలు

మొదటి పేజి తురువాయి..

ప్రధానిమోడీ రెండు రోజులు గల్ఫ్ పర్యటిస్తున్న సందర్భంగా గల్ఫ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గల్ఫ్ వలస కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రత్యేక చట్టాలుఏర్పాటు చేసి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భారతప్రధానీ నరేంద్రమోడీ ఈనెల 13,14 రెండు రోజులు గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబి పర్యటించనున్న సందర్భంగా గల్ఫ్ కార్మికుల కుటుంబాలు తమ సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలలో 88 లక్షల మంది వలస కార్మికులు నివసిస్తున్నారని వారికి కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గమ్యస్థాన గల్ఫ్ దేశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటూ స్వదేశానికి అత్యధిక విదేశి మారక ద్రవ్యం పంపిస్తున్న ప్రవాస భారతీయ కార్మికుల సేవలను గుర్తించాలని కోరారు. సౌదీ అరేబియా, యూఎఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయ సంఘాల ప్రతినిధులతో జనవరి చివరి వారంలో దుబాయిలో సంప్రదింపులు సమావేశం నిర్వహించి గల్ఫ్ కార్మికుల కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, సామాజిక భద్రతా పథకాల గురించి చర్చించారు. భారత్ గల్ఫ్ దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కొన్ని సూచనలు, కోరికలతో కూడిన నివేదిక తయారుచేశారు. అహ్లాన్ మోడీ బహిరంగ సభ, బాప్స్ హిందూ దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గల్ఫ్ ప్రాంతంలో పనిచేసే వలస కార్మికుల సంక్షేమానికి పథకాలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు. ప్రవాసీ భారతీయ బీమ యోజన అనే రూ.10 లక్షల ప్రమాదభీమా పథకంలో సహజ మరణాన్ని చేర్చాలి. ఈసిఆర్, ఈసి ఎన్నారై అనే రెండు రకాల పాస్‌పోర్డు దారులకు భీమా సౌకర్యం కల్పించాలి. రెండు రకాల పాస్‌పోర్టు వర్గీకరణను రద్దుచేసి ఒకే రకం పాస్‌పోర్టును ఇవ్వాలి. గల్ఫ్‌లోని భారతీయ వలస కార్మికులకు భీమా, పెన్షన్‌తో కూడిన సమగ్ర సామాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలి. వాపస్ వచ్చే వలసదారుల కోసం పునరేకీకరణ, పునరావాసం పథకాన్ని రూపొందించండి. ఎమిగ్రేషన్ యాక్టు 1983ని ఆధునీకరించాలి. ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలను క్రమం తప్పకుండా సమీక్షించడానికి గల్ఫ్ దేశాలతో సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయాలి. గల్ఫ్ దేశాల కంపెనీ యాజమాన్యాల నుంచి ఉద్యోగ అనంతర ప్రయోజనాలు (ఎండ్ ఆప్ సర్వీస్ బెనిఫిట్స్) పొందేందుకు న్యాయ సహాయాన్ని అందించండి. విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారందరికీ ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ) పిడిఓటిని నిర్బంధంగా అమలు చేయాలి. విదేశి మారకద్రవ్యం పంపేవారికి బంగ్లాదేశ్ ప్రభుత్వం లాగా రెండున్నర శాతం ప్రోత్సాహకం అందించాలి. భారత దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలి. భారతదేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోరుతూ అమలుచేయాలి. ప్రస్తుత ప్రభుత్వాలు అమలుచేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న కార్మికులు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్నవారిని దూరం చేయొద్దని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గల్ఫ్‌కార్మికుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

### గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
### ప్రత్యేక చట్టాలు ఏర్పాటుచేసి వాటిని అమలు చేయాలి
### టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంధ భీంరెడ్డి



గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రత్యేక చట్టాలు ఏర్పాటుచేసి వాటిని అమలు చేయాలని టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంధ భీంరెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాసారు. ఈనెల 13,14 తేదిలలోగల్ఫ్ దేశాలలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటిస్తున్న దృష్ట్యా గల్ఫ్ కార్మిక సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని పరిశీలించాలని, కార్మిక కుటుంబాలు అనేకమంది రోడ్డున పడుతున్నారని, కార్మికుల పిల్లలకు విద్యాసంస్థల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని, గల్ఫ్ దేశాలలో పనిచేసి స్వగ్రామానికి వచ్చిన కార్మికులకు ప్రత్యేక అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసి వాటిని అమలు చేయాలని, పలు డిమాండ్లతో లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో అగ్ర దేశాల సరసన భారత్





మొదటి పేజి తురువాయి..

మహిళలు హారతి పట్టి, తిలకం దిద్దారు. గజమాలతో సన్మానించారు. మొత్తంగా 3వ రోజూ ప్రజాహిత యాత్రకు అడుగడుగునా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గడప గడపకు ఈ సందర్భంగా ఆయన తిరుగుతూ ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వేములవాడ నియోజక వర్గానికి చ్చిన నిధులను లెక్కలతో తెలిపారు. కృష్ణా జలాల వాటా విషయంలో అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని అన్నారు. అది జీర్ణించుకోలేకనే కేంద్రంలోని బిజెపి సర్కారుపై కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల రామమందిరం కలను సాకారం చేసిన ఘనత ప్రధాని మోడీ సర్కారుకే దక్కిందని అన్నారు. కేంద్రంలో మరోసారి మోడీ ప్రధాని కావాల్సిన అవసరముందని తెలిపారు. ఈసారి జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఎక్కువ స్థానాల్లో బిజెపి గెలిపించాలని కోరారు. కాగా వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు సమస్యలపై ప్రజలకు వినతుల రూపంలో ఏకరువు పెట్టుకున్నారు. వేములవాడ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూములు కొల్పోతున్న బాధితులు బండి సంజయ్‌ను కలిసి తగిన పరిహారం చెల్లించేలా చూడాలని, లేదా గెజిట్ నుంచి ఆ భూములను తొలగించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని కోరారు. దీనికి ఆయన సానుకూలం స్పందించినట్లు బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## రాజన్న ఆలయం భక్తజన సంద్రం

మొదటి పేజి తురువాయి..



- మేడారం జాతర ఉండటంతో భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు
- భక్తుల రద్దీతో కిక్కిరిసన ఆలయ ప్రాంగణాలు

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఈ నెలలో మేడారం జాతర ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేశారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భక్తుల వాహనాలత పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మానసిక దివ్యాంగుల పిల్లల అభివృద్ధికి తగిన సహాయ సహకారాలను అందిస్తా

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులందరిని అప్యాయంగా పలకరిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితి, చెబుతున్న పాఠాలను, వసతి గృహ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మనిషిలో అవిటితనం ధైర్యానికి, విజయానికి ఆటంకం కాదని, ఆత్మస్థైర్యంతో ప్రపంచాన్ని జయించగలమని నిరుపిస్తున్న విద్యార్థుల శ్రేయస్సు కొరకు జిల్లా పరిపాలన ద్వారా అవసరమైన నిధులను, సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలకు తగ్గట్లుగా విద్యాబద్ధులును అంకితభావంతో విద్యను నేర్పిస్తున్న టీచర్లకు, వారికి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తున్న తల్లిదండ్రులకు ఆమె అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు ప్రదర్శించిన డ్యాన్స్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లాలో గ్రూప్ 1,2, ఆర్‌అండ్‌బి, టీచర్ల నోటిఫికేషన్ కొరకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ప్రతి బ్యాచ్‌లో 400 నుండి 500 విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు వారధి సంస్థ ద్వారా వివిధ సామాజిక కార్యక్రమాలకు 150 కోట్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వారధి సొసైటీ ద్వారా మానసిక దివ్యాంగుల పాఠశాలకు రూ.6లక్షల విలువగల 120 బెడ్స్‌ను విద్యార్థుల కొరకు ప్రధానం చేశారు. అనంతరం గ్రూప్ పోటీ పరీక్షల కొరకు సిద్ధమయ్యే ఇద్దరు యువతులకు రూ.18వేల విలువ గల పుస్తకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగుల పాఠశాల చైర్మన్ చాడ వెంకట్ రెడ్డి, మాజీ ట్రస్టీ గొట్టే భూపతి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వారది సొసైటీ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, సభ్యులు సముద్రాల జనార్ధన్ రావు, ప్రొఫెసర్ మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పరామర్శించిన సిపిఎం నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గత నెలలో ఆరోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను సోమవారం ఖమ్మం జిల్లాలోని తెల్దార్‌పల్లి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవలని, మళ్లీ ప్రజా సమస్యల కోపం పోరాడేందుకు ప్రజల వద్దకు రావాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మహాజన పాదయాత్ర సుమారు 4500 కిలోమీటర్ల చేసిన ప్రజానాయకుడు తమ్మినేని వీరభద్రం అని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సిపిఎం నాయకులకు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అనేక ఉద్యమలు నిర్వహించారని అన్నారు. ఆయన త్వరగా కోలుకొని ప్రజల్లోకి మళ్లీ రావాలని ఆకాంక్షించారు.


తమ్మినేని వీరభద్రంను కలిసిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు కల్లెపల్లి అశోక్, మొదుంపల్లి శ్రవణ్, దివాకర్, మోహన్ ఉన్నారు.

## కొండగట్టులో తప్పిపోయిన చిన్నారిని అప్పగించిన ఏఎస్ఐ

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి సోమవారం రేగొండ మండలానికి చెందిన రాజా గౌడ్ తన భార్యతో పాటు నాలుగేళ్ళ వినితన చిన్నారితో కలిసి రాగా దర్శనం అనంతరం చిన్నారి తప్పిపోయింది. వెంటనే అవుట్ పోస్టులు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి బాధితుడు రాజా గౌడ్ సంప్రదించాడు. దీంతో ఏఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో ఆలయంలో సుమారు అరగంట సేపు గాలించి చిన్నారిని గుర్తించి వెంటనే వారు తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా పోలీసులు సకాలంలో స్పందించి తమ చిన్నారిని అప్పగించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# మళ్లీ దొంగలు పడ్డారు

- తాళం వేసిన మూడు ఇండ్లలో దొంగతనం
- సొత్తు ఎత్తుకెళ్లిన దుండగలు
- వరుస చోరీలతో భయాభ్రాంతులకు గురవుతున్న ప్రజలు
- సీసీ కెమెరాల్లో దొంగల గుర్తింపు
- మర్తన్‌పేటలో చోరీకి పాల్పడినవారని అనుమానం
- పోలీసులకు సవాల్‌గా మారిన వరుసు దొంగతనాలు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** వరుసుగా దొంగతనాలు చేసుకుంటూ ఇటు ప్రజలకు అటూ పోలీస్‌లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు మళ్లీ దొంగతనానికి పాల్పడి పోలీస్‌లకు సవాల్ విసిరారు. సోమవారం తెల్లవారు జామున కోనరావుపేట మండలం శివంగళపల్లిలో తాళం వేసిన ఉన్న మూడు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం మర్తన్‌పేటలో దొంగతనానికి ఇద్దరు మంకీ క్యాప్‌లు ధరించిన దొంగల ముఠా వారే తిరిగి శివంగళపల్లిలో చోరీలకు పాల్పడినట్లు పోలీస్‌లు గుర్తించారు. గ్రామానికి చెందిన గూడూరి లక్ష్మినారాయణ ఇంట్లో చొరబడిన దొంగలు రూ.5 వేల నగు, బొడ్డు దేవయ్య ఇంట్లో నుంచి 35 తులాల వెండి అభరణాలు, జంగం లక్ష్మి ఇంట్లోకి వెళ్లిన దొంగలు 25 తులాల వెండి అభరణాలతో పాటు రూ.3 వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై అంజనేయులు ఘటన స్థలానికి వెళ్లి, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. గ్రామంలో పోలీసులు డాగ్‌స్క్వాడ్‌తో దర్యాప్తు చేశారు. కాగా వరుసగా మంకీ క్యాప్‌లు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోని, ఇద్దరు వ్యక్తులు ఇలా వరుసగా దొంగతనాలకు పాల్పడడంతో పోలీస్‌లకు సవాలుగా మారింది. ఎందుకంటే చోరీలకు పాల్పడిన స్థలంలో ఎలాంటి క్లూస్ దొరకకపోవడంతో దొంగలను పట్టుకోవడంలో పోలీస్‌లకు తిప్పలు తప్పడం లేదు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది లేకపోవడం, బందోబస్తుల పేరిట సిబ్బంది వెళ్లడంతో రాత్రి పూట మండలంలోని 28 గ్రామాల్లో గస్తీ తిరిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, దొంగతనాలను నివారించేందుకు తగినంతగా సిబ్బందిని కేటాయించి, మండల ప్రజలకు గట్టి భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలీసుల కస్టడీలో తోట శ్రీపతిరావు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ యొక్క తీగలగుట్టపల్లిలోని రోడ్ నెంబర్ 16, కార్తికేయనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లను కూల్చి అక్రమంగా భూకబ్జాకు పాల్పడ్డ నింధితుడు ఆర్టీఏ మెంబర్ తోట శ్రీపతిరావును ఈనెల 6వ తేదీ మంగళవారం అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా గౌరవ కోర్టు నిందితుడిని 14 రోజుల రిమాండ్ విధించి, జైలుకు తరలించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా జైలులో ఉన్న శ్రీపతిరావును, పై కేసుకు సంబంధించి మరింత కీలక సమాచారం సేకరించేందుకు కోర్టు ద్వారా, అనుమతి మేరకు సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటల వరకు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పోలీస్ కస్టడీకి తీసుకున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా పోలీస్ కస్టడీలోకి తీసుకున్న శ్రీపతిరావు



కరీంనగర్‌లోని ఇంట్లో సోదాలు జరిపినట్లు తెలిసింది. ఇట్టి సోదాలో నమోదైన కేసుకు సంబంధించిన పలు కీలక డాకుమెంట్లను లభించాయని, వాటిని కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారని సమాచారం.



## స్కూటీ అదుపుతప్పి సైన్‌బోర్డుకు ఢీ కొట్టడంతో వివాహితకు గాయాలు

**జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త:** హుజురాబాద్ మండలం రాజాపూర్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం జమ్మికుంట నుండి హన్మకొండకు స్కూటీపై వెళ్తున్న రేవూరి కల్పన అనే వివాహిత తన స్కూటీ అదుపుతప్పి సైన్ బోర్డును డీకొట్టడంతో కిందపడిపోయి గాయాలపాలైంది. అప్పటికే అరగంటకు పైగా గాయాలతో బాధపడుతున్న కల్పనను దారిన పోయేవారు ఎవరు గమనించలేదు. జమ్మికుంట నుండి హుజురాబాద్‌కు వెళ్తున్న ఒడితల ప్రణవ్ పీఆర్‌వో రవీందర్ వివాహితను గుర్తించి, స్కూటీ తీసి పక్కనపెట్టి ఆ మహిళకు మంచినీరు తాగించారు. అప్పటికి దారినపోయేవారు గూమిగూడారు. 108 వాహనానికి ఫోన్ చేసి, హుటాహుటిన గాయాలపాలైన కల్పనను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫైనాన్స్ కంపెనీ పనిమీద స్కూటీపై జమ్మికుంటకు వచ్చిన కల్పన అదుపుతప్పి గాయాలపాలైన సంఘటనను హన్మకొండలోని ఆమె కుటుంబీకులకు తెలిపారు. హుటాహుటిన కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమచికిత్స అనంతరం హన్మకొండ ఆసుపత్రికి తరలించారు. పిఆర్‌వో రవీందర్ మానవతవాదాన్ని పలువురు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## వేములవాడలో గొంతు కోసి దారుణ హత్య

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి దారుణ హత్య జరిగింది. బైపాస్ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే గెస్ట్‌హౌస్ పక్క గల్లీలో శ్రీధర్ అనే వ్యక్తిని గొంతు కోసి అతికిరాతకంగా చంపారు.



పట్టణ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం కురుకుంట్ల శ్రీధర్ (24)ను కురుకుంట్ల బాబు ఆదివారం రాత్రి ఇంటి నుంచి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇద్దరు కలిసి మద్యం తాగుతున్న సమయంలో బాబు శ్రీధర్ గొంతు కోసి చంపాడని పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి వివరాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు మృతుని వద్దకు చేరుకొని బోరున విలపించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ ప్రారంభించారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామానికి చెందిన పల్లె రమ్య (40) అనే మహిళ తన కొడుకు ఉద్యోగం రాలేదని బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది ఈ నెల 10న ఇంట్లో పురుగల మందు సేవించింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రిలో చేర్పించి అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఆమె పరిస్థితి విషమించి, మృతి చెందినట్లు ముస్తాబాద్ ఎఎస్ఐ హెచ్.వెంకట రమణ తెలిపారు. ఈ మేరకు మృతురాలి కొడుకు పల్లె నిఖిల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని, విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థి అక్షిత మృతికి బాధ్యులను శిక్షించాలి



**మల్యాల, ప్రభాత వార్త:** కరీంనగర్ లోని తీగల గుట్టపల్లె లోపల ప్రభుత్వ సంక్షేమ కళాశాలలో ఇటీవల మృతి చెందిన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన జనుప అక్షిత అనే ఇంటర్ విద్యార్థి మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని, మృతికి గల బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థి తండ్రి జనుప గంగాధర్ వినతి పత్రం అందజేశారు. విద్యార్థి మృతి పై పలు సందేహాలు ఉన్నప్పటికి పోలీసులు పట్టించుకోవడం లేదని, మృతికి గల బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించి ప్రభుత్వం 50 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించి తమ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల బిజెపి నాయకులు ముదిగంటి రాజారెడ్డిలు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన ముష్క సదయ్య(45) అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం సదయ్యకు వ్యవసాయం కలిసి రాక కుటుంబ పోషణతో ఆర్థిక ఇబ్బందుల పెరగడం, దానికి తోడు ఎదిగిన బిడ్డ వివాహం ఎలా చేయాలో అర్థం కాక జీవితం పై విరక్తి చెంది తన పంట పొలం వద్ద గల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య రేణుకతో పాటు కుమారుడు, కుమార్తె కలరు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు.



## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పెగడపల్లి విద్యార్థి

పెగడపల్లి - (ప్రభాతవార్త :



జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెగడపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి కంది యోగేశ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు లలిత, పిఈటీ రమేష్ తెలిపారు. డిసెంబర్ 20న మెట్‌పల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందున గుజరాత్ రాష్ట్రంలో ఫిబ్రవరి 16నుండి 18 వరకు జరిగే జాతీయ స్థాయి అండర్-14 విభాగంలో 60 మీ॥ రన్నింగ్, లాంగ్‌జంప్, 600 మీ॥రన్నింగ్ విభాగంలో పాల్గొనన్నుట్లు తెలిపారు. యోగేశ్‌కు గ్రామ మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్ రూ.3 వేలుు, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కిషన్ రెడ్డి రూ.2 వేలుు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లచ్చయ్య, కిషన్ రెడ్డి, తిరుపతి, జ్యోతి, విజయలక్ష్మి, శ్రీనివాస్, వేణుగోపాల్, మంజుభార్గవి, అనురాధ, శ్రీలత, మల్లేశం తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాండి

కోరుట్ల (ప్రభాతవార్త:



ఛలో గావ్ ఛలో బస్తీ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు 11,12 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, కౌన్సిలర్ మాడవేణి నరేష్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మినారాయణ, మార్కల గణేష్, అందుర్తి రమేష్, కొంద్ర నరహరి అభి, మిట్టపెల్లి గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌కు దరఖాస్తుల స్వీకరణ

కోరుట్ల రూరల్, (ప్రభాతవార్త:

మండలంలోని జోగిన్‌పల్లి, మోహన్‌రావుపేట గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీల అమలులో భాగంగ గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన దరఖాస్తులను గ్రామ పంచాయతి ఆవరణలో విద్యుత్ అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్, గ్రామశాఖ అధ్యక్షుడు తేలు రాజు కుమార్, నాయకులు పోతవేణి శేఖర్, బూర్గల శ్రీహరి, ఇంద్రాల హరీష్, ఇంద్రాల అశోక్, కాంపెల్లి రాము, విద్యుత్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామ మందిర యాత్రకు బయలు దేరిన 40 మంది భక్తులు

పెగడపల్లి - (ప్రభాతవార్త :



మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన 40 మంది రాముని భక్తులు సోమవారం అయోధ్య రామ మందిర యాత్రకు బయలుదేరారు. పెగడపల్లి శివాలయంలో పూజలు చేసి రామనామ భజనలతో పాటలు పాడుతూ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, మండల అయోధ్య కమిటి కన్వీనర్ చింతకింది కిషోర్, నాయకులు పల్లె మోహన్ రెడ్డి, బాబు, అంజన్న, అంజి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

ఓదెల, (ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు మెరుగు భీష్మాచారి, క్యాతం వెంకటేశ్వర్లు, ఖ్యాతం రాజేంద్ర ప్రసాద్, ఖ్యాతం శ్రీనివాస్, క్యాతం మల్లేశం, అరుకాల నారాయణ, కడేర్ల రమేష్, మాటేటి సతీష్, పరంధాములు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

పెగడపల్లి - (ప్రభాతవార్త :



మార్కండేయ జయంతి ఉత్సవాలను పెగడపల్లి, బతికపల్లి గ్రామాలలో పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బోగ గంగాధర్, కార్యవర్గ సభ్యులు అశోక్, మల్లేశం, రవి, నర్సయ్య, రమేష్, వెంకటేశం, నారయణ తదితరులు ఉన్నారు.

## పెగడపల్లి ఎస్ఐగా రామకృష్ణ

పెగడపల్లి - (ప్రభాతవార్త :



పెగడపల్లి ఎస్ఐగా రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెగడపల్లిలో ఎస్ఐగా పని చేసిన సతీష్ గొల్లపెల్లి బదిలీ కాగా ఆయన స్థానంలో ధర్మపురి ఎస్ఐగా పని చేసిన రామకృష్ణ పెగడపల్లికి బదిలీపై వచ్చారు.

## అంగరంగ వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ధ్వజస్తంభ వార్షికోత్సవం

జూలపల్లి, (ప్రభాతవార్త :



శ్రీ మల్లికార్జునస్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవం, ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ ధ్వజ స్తంభ వార్షికోత్సవ, నందీశ్వర శిఖర స్థాపన, నవగ్రహపూజ, రుద్ర హోమం, రుద్రాభిషేకం కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్‌యాదవ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా షీప్ ఫెడరేషన్ చైర్మన్ తమ్మడవేన ఓదెలుయదవ్, జూలపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహ యాదవ్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి సందనవేని రాజేందర్‌యాదవ్ 5116/విరాళంగా అందజేశారు. శ్రీ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవసంఘం అధ్యక్షుడు జెల్ల కనుకయ్య, కమిటీ సభ్యులు అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాడి నాగరాజు, దాడి నరేష్, సందబోయిన మల్లేష్, కొమ్మ పోచాలు, భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## జూలపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎన్ శ్రీదర్ బాధ్యతలు స్వీకరణ

జూలపల్లి, (ప్రభాతవార్త :



ఇటీవల పోత్కపల్లి ఎస్ఐగా పనిచేసి బదిలీపై సోమవారం రోజున జూలపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్న ఎన్.శ్రీధర్ ఎస్సై మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నే నియంత్రణలో టెక్నాలజీని ఉపయోగించుకుంటూ కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని అదేవిధంగా గంజాయి, ఇతర డ్రగ్స్ సరఫరా చేసే, వినియోగించే వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని, సైబర్ సంబంధించిన నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామని ప్రజలందరూ పోలీసులకు ఎల్లవేళలా సహకరించాలని కోరుచున్నట్లు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి సూచనలు ఇవ్వడం జరిగింది.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

ఎలిగేడు, (ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహించి ఎన్నికల కోడ్‌లో భాగంగా బదిలీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో బచ్చి శ్రీనివాసమూర్తిని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, మాజీ సర్పంచులు, కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బచ్చి శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఎలిగేడు మండలంలో పనిచేసిన కాలంలో నాకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు, సింధుజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది, బూర్ల సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఎలిగేడులో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

ఎలిగేడు, (ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో సోమవారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు

## సమ్మక్క సారలమ్మ కమిటీ ఎన్నిక

ఎలిగేడు, (ప్రభాతవార్త :

ఎలిగేడు, లాలపల్లె శివారులోని పెళ్లిపోరుగుట్ట వద్ద 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర కమిటీని ఎన్నుకొన్నారు. చైర్మన్‌గా సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా కవ్వంపల్లి స్వామి, ప్రధానకార్యదర్శిగా అమ్ముల కుమారస్వామి, కోశాధికారి బూర్ల సత్యనారాయణలను ఎన్నుకొన్నారు. వేలం పాటలు కూల్ డ్రింక్ దుకాణానికి 2100 కొబ్బరికాయలు 6000, ఒక 100 వైన్, 10500 వందలు కోళ్లకు ఐదువేలు వేలంలో దక్కించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతలకు ముక్కుని చెల్లించుకోవాలని చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

జగిత్యాల వార్త

# ఉద్యోగులకు చేసిన పనులే చిరస్థాయి గుర్తింపు

**స్థాన చలనం వ్యక్తికే తప్ప సేవలకు కాదు**

**జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఉద్యోగులు తమ చేసిన సేవలు శిరస్థాయిగా గుర్తింపునిస్తాయని జగిత్యాల జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ కార్యాల యంలో సోమవారం ఎన్నికల నేపథ్యంలో బదిలీల్లో భాగంగా జిల్లాలో సేవలందించి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న జిల్లాలోని ఎంపిడివోలను సన్మానించి అభినందించిన జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉద్యోగులకు స్థాన చలనమే తప్ప సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, అంకిత భావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రజల్లో గుర్తింపు గౌరవం చిరకాలం ఉంటాయని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు. తాను జెడ్పీ చైర్‌పర్సన్‌గా పదవిగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు చాలా మంది ఎంపి డివోలు విధులు నిర్వహి స్తున్నారని తామంతా ఒకే కుటుం బంలో ఉంటు ఒకరికి మరొకరు అన్నట్లుగా సేవలు కొనసా గించమన్నారు.



తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా ఎన్నికవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని, పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంతటి గుర్తింపు రావడంలో ఎంపి డివోల పాత్ర ఎంతో ఉందన్నారు. పల్లె ప్రగతిలో జగిత్యాల జిల్లాలో పల్లెలు స్వచ్ఛంగా ఉన్నాయంటే అందులో మీ పాత్ర, సేవలు మరువలేనివి అని ఒత్తిడిని తట్టుకొని ప్రజల కోసం మీరు అందించిన సేవలు జిల్లా కేతిని ఇమ్మడింపజేయన్నారు. జగిత్యాల జిల్లాను అగ్రగామిలో నిలిపిన మీరు ఏ ప్రాంతంలో ఉన్న ఏ అవసరం ఉన్న మీ కోసం పని చేసేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా నని అన్నారు. ఎంపిడివోలుగా విశిష్ట సేవలు అందించిన మీరు అందరు ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవాలని మీ సేవలు చిరస్మ రణీయంగా గుర్తుంటాయని జెడ్పీ చైర్‌పర్సన్ కొని యాడారు. మీకు కేటాయించబోయే మండ లాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి పరుచడంలో కీలకపాత్ర పోషించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో రఘువరన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి అర్హుల నమోదు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



రాష్ట్రప్రభుత్వం 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియో గదారులకు అంది స్తున్న గృహజ్యోతి పథకంలో అర్హులను ఎంపిక చేసేందుకు గాను కొడిమ్యాల మండలం చెప్యాల, నాచుపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియ సోమవారం పూడూర్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హుల జాబితా ప్రకారం వారి ఆధార్ కార్డు, సెల్ నెంబర్, రేషన్‌కార్డుతో పాటు ప్రజా పాలనలో ధరఖాస్తు చేసుకున్న రసీదు నెంబర్, కరెంటు బిల్లుకు సంబంధించిన వివరాల నమోదుపై సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను ఎఈ శ్రీనాథ్ పరిశీ లించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా బాధ్యతయుతంగా లబ్దిదారుల వివరాలు నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. పూడూర్ సబ్ డివిజన్ పరిధిలో నాచుపల్లి గ్రామంలో గృహ వినియోగ దారుల కనెక్షన్లు సుమారు 1250,గాను 600 పూర్తయినవి, చెప్యాలలో 916 గాను 420 గృహ వినియోగదారుల వివరాలను సోమ వారం నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ సిబ్బందికి తమ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలతో సహకరించాలని అన్నారు. ఈనెల 15 లోపే నమోదు చేసుకోవాలని, వినియోగదారులు తమ సిబ్బందికి సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ రాజనర్సయ్య, జూనియర్ లైన్‌మెన్లు హరీష్, తిరుపతి, చారి అనిల్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## వాణినగర్ పద్మశాలి సేవా సమితి అధ్యక్ష,కార్యదర్శులుగా ప్రభాకర్,రఘు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



వాణినగర్ పద్మశాలి సేవా సమితి నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా కొక్కుల ప్రభాకర్, వాసం రఘుకుమార్‌లను సోమవారం ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా అసం శ్రీనివాస్, చింతకింది నరేందర్, సహాయ కార్యదర్శిగా కట్కం రవీందర్, కోశాధికారిగా జుంజూరు శ్రీహరి, డైరెక్టర్లుగా చెన్న శ్రీనివాస్, ఊరేడి భాస్కర్, పడాల సురేష్, వేముల రాజేందర్, చెన్న రఘు, గాలిపెల్లి రవి, మహిళా డైరెక్టర్లుగా జయశ్రీ, సుధ, లత, సూర్యకళ, అనురాధ, లక్ష్మి ప్రసన్నలు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా చెన్న చంద్రయ్య, సలహాదారులుగా గుర్రం దయాకర్, అడ్లగట్ట రవీందర్, ఎనగందల నగేష్‌లు నియామకయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

**మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు పేర్కొ న్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆదేశా నుసారం సోమ వారం జగిత్యాల పట్టణ ంలో ప్లాస్టిక్ నిషేదం, ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూలు హోటల్ లలో పారిశుధ్యంపై పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ అనిల్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ నిషేదం అమలులో ఉన్న దృష్ట్యా నిషేధిత ప్లాస్టిక్ వినియోగించవద్దని, వ్యాపారులు తప్పనిసరిగా మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల జరిమానా విధించి షాపులు క్లోస్ చేయబడునని, అలాగే హోటల్స్ పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇట్టి డ్రైవ్ యందు శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ లత, ఈ.ఈ శ్రీకాంత్ జవాన్లు ఉన్నారు.

## గావ్ చలో బస్తీ చలో

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పాతగూడూర్ గ్రామంలో బిజెపి గావ్ ఛలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ గత పది సంవత్సరాలో మోడీ దేశానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని, మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుతున్న తీరు గురించి తెలుపుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును బిజెపికి వేసి దేశాన్ని మరింత శక్తివంతంగా మార్చాలనికోరుతూ గడప గడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము రాంబాబు, బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంతరావు, బిజెవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్, మండల ఓబిసి ఉపాధ్యక్షులు మెడిపల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు మేడిపల్లి రామాంజనేయులు, పోర్థిమాధవ్, గోగు అరుణ్, గ్రామ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఇద్దరు ఎస్సైలు బదిలీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎ.అనిల్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ నుండి ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్‌కు, ఆర్.ఉమాసాగర్ ఇబ్రహీం పట్నం పోలీస్‌స్టేషన్ నుండి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ బదిలీ చేసినట్లు ఉత్త ర్వులో పేర్కొన్నారు.

## మహిళా సాధికారత టీం పాఠశాలలో అవగాహన

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్, స్కూల్ అండ్ కాలేజ్, లక్ష్మిపూర్ మహిళా సాధికారత టీం వారు పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి మొదటగా బేటీ బచావో బేటీ పడావో పథకం గురించి, మహిళా హక్కుల గురించిసాధికారిత గురించి చెప్పడం జరిగింది. తర్వాత బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి సేఫ్ టచ్ అన్‌సేఫ్ టచ్‌ల గురించి, బేటి బచావో బేటి పడావో స్కీం గురించి టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది. పోక్సో చట్టం గురించి, పిల్లలలో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనేదాని గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ .జి.మమత సూపర్వైజర్ జానకి, డ్యూ టీమ్ కోఆర్డినేటర్ కె.అశ్విని టీమ్ మెంబర్స్ గౌతమి, హేమశ్రీ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను పాల్గొనడం జరిగింది.



## బిజెపి పట్టణ అధ్యక్షులు గోపాల్‌ను సన్మానించిన బిజెపి నాయకురాలు భోగ శ్రావణి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులుగా నూతనంగా నియామితులైన రంగు గోపాల్ కమలా నిలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులుగా గాదసు రాజేందర్, పవన్‌సింగ్, కొక్కిస సత్యం, బడే శంకర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మమత, పుష్ప, భానుప్రియ, మల్లీశ్వరి, మధురిమ, జగిత్యాల పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా భక్త మార్కండేయ జయంతి

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



భక్త మార్కండేయ జయంతి సందర్భంగా సారంగా పూర్ మండలం అర్పపల్లి గ్రామ శ్రీభక్త మార్క ండేయ దేవాల యంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి.

# మేడారంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**ఏటూరునాగారం ఐటిడిఏ పీఓ అంకిత్**
**ములుగు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ**

*ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*

మేడారం జాతరలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్ లో జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందితో మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం జాతరను అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరించి మహా జాతరను విజయవంతం చేయాలన్నారు. జంపన్న వాగు వద్ద విధులు నిర్వర్తించే అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జాతర పరిస రాల్లో భక్తులకు అర్థమ య్యేలా ఆర్ అండ్ బి శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జన సమూ హంలో పారిశుద్ధ్య నిర్వహణ 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటి కప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది యూని ఫాం, గ్లౌజ్‌లు, మాస్కులు ధిరించేలా అధికా రులు చూడా లని పేర్కొన్నారు. ఆరోగ్య పరంగా అన్ని రకాల మందు లను అందు బాటులో ఉంచుకొని వైద్య సిబ్బంది సేవలం దించాలని సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిస రాలు, గిరిజన సంస్కృతి, సాంప్ర దాయాల ప్రకారం జాతర నిర్వ హించాలని తెలిపారు. శాఖల వారు సెక్టార్లను అంతర్గ తంగా విభజించి, సిబ్బందికి



షిప్పుటవారీగా విధులు అప్పజెప్పా లన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, జాతరలో ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరుపుకోవాలని తెలిపారు. గద్దెల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది సహనం కోల్పోకుండా భక్తులకు సేవలందించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని తెలిపారు. ప్రతి సెక్టార్‌లో త్రాగునీరు. టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్, సెక్టోరల్ అధికారులు,సిబ్బంది

# ఈవీఎం ఫస్ట్‌లెవల్ చెకింగ్ ప్రక్రియ తనిఖీ

**మొదటి పేజీ తరువాయి**

కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, సుమారు 3785, ఈవీఎంలు బ్యాలెట్ యూనిట్స్ 1366, కంట్రోల్‌యూనిట్స్ 1122, వివిప్యాట్స్1297 ఇప్పటివరకు 3127ఎఫ్ఎల్‌సీ పూర్తిచేయడం జరిగిందని, 14వ తేదీలోగా మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు. పదిమంది ఇంజనీర్లు, సుమారు 150మంది సిబ్బందితో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ఫస్ట్‌లెవల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. సీఈవో ఈవీఎం కన్సల్టెంట్ అధికారి ఎ.ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనల మేరకు జరుగుతున్న ఎఫ్ఎల్‌సీ



ప్రక్రియలు పరిశీలించడం జరిగిందని, అన్ని నిబంధనల ప్రకారం ఎఫ్ఎల్‌సీ జరుగుతుందని, గడువులోగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తనిఖీ పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నత్తనడన సాగుతున్న ఎండోమెంట్ భవనాలు

**-మీడియా పాయింట్ డైనింగ్ హాల్ పనులకు క్యూరింగ్ లేదు**
**-పూజారుల పూజా మందిరాన్ని గాలికి వదిలేసిన కాంట్రాక్టర్**
**-పనుల్లో నాణ్యతను క్యూరింగ్‌ను పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు**
**-లక్షల నిధులతో చేపట్టిన పనులు, ఇష్టారాజ్యంగా చేస్తున్న వైనం**
**-పనులు బాగా లేకుంటే బిల్లులు ఆపుతామని మంత్రి హెచ్చరికలు గాలికేనా ?**

*మేడారం, ప్రభాతవార్త :*

భక్తుల సౌకర్యం కోసం ఎండోమెంట్ ద్వారా చేస్తున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. గద్దెల వెనుక వైపున నాలుగు విధాలుగా పనులు చేస్తున్నారు. గద్దెలకు వెనుక భాగాన మంకె పక్కన్నే మీడియా పాయింట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. కానీ భవనానికి రెండు రోజుల క్రితమే స్లాబ్ వేశారు. క్యూరింగ్ చేయడం లేదు. దీంతో గోడలకు తడి లేకపోవడంతో పగుళ్ళు తేలుతున్నాయి. ఈ విషయం గద్దెల వద్దకు దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అదేవిధంగా దీనికి ఎదురుగా ఉన్నటువంటి వీఐపీ అధికారులు పూజల కోసం వెళ్ళే పూజామందిరం పనులు కూడా గాలికి వదిలేశారనే ఆరో పణలు ఉన్నాయి. కాంట్రాక్టర్ మాత్రం కనీసం పనుల వైపు కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ఎప్పుడో ఒకసారి చూసి



వెళ్తున్నారు. ఇదేమి విచిత్రమో కానీ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని అంటున్నారు. గద్దెల చుట్టూ చేపట్టిన పలు రకాల పనుల్లో పూజా మందిరం, ఎదుర్కోళ్ళ గడి పనులు పూర్తయ్యాయి. భోజన శాల నూతనంగా నిర్మించే భవనం నాణ్యత లేకుండా ఉంది. ఈ ఐదు రకాల పనులు ఆలస్యంగా ప్రారంభించి హడావుడిగా చేసి ముగించారు. మంకె పక్కన గల మీడియా పాయింట్ నిర్మాణ పనులు అరకొరగా చేసి వదిలేశారని అంటున్నారు. జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా సీతక్క సైతం పరిశీలించారు. ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర ఇంకా 10 రోజులే ఉందని, దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులు ఇలా చేయడం ఏంటని ప్రశ్నించారు.

## పట్టు పరిశ్రమ రంగంలో రైతులు గణనీయమైన ప్రగతిని సాధించాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

పట్టు పరిశ్రమ రంగంలో రైతులు గణనీయమైన ప్రగతిని సాధించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం, కేంద్రీయ పట్టు మండల, ములుగు, సిద్దిపేట జిల్లాలు, తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పట్టు రైతులు, రీలర్లు, వీవర్ల సమ్మేళనం పట్టు కృషి మేళాను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ స్టాళ్లను కలెక్టర్ సందర్శించగా వాటిని గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో గణనీయమైన ప్రగతిని సాధించి ఆదర్శంగా నిలవాలన్నారు. పట్టు పరిశ్రమ రంగానికి సహకారం అందిస్తామన్నారు. సమావేశానికి రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ జెడి లత మాట్లాడుతూ పట్టు పరిశ్రమల రంగంలో రైతులు లాభాలను గడిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసూర్‌లోని సిఎస్ ఆర్టిఐ డైరెక్టర్ గాంధీ దాస్, వరంగల్ జెడిఎస్ అన సూయ, డాక్టర్ వినోద కుమా ర్ యాదవ్, అధికా రులు, పట్టు రైతులు, రీలర్లు, వీవర్లు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*



వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీక రించారు. ఈసందర్భంగా జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన కె.మోహన్‌రెడ్డి తమ పక్కభూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్‌టవర్ నిర్మిస్తున్నారని అట్టి సెల్‌టవర్‌ను తీసివేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ సమస్యలపై స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం, ఉప్పుగల్, లింగాలఘణపురం మండలం వడిచర్ల, జనగామ మండలంతోపాటు ఇతర గ్రామాల నుంచి ప్రజలు ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తులు అందచేశారు. సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 19డిపార్ట్‌మెంట్‌లకు గాను మొత్తం 60దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్ర మంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోరామ్మూర్తి, డీఆర్‌డీవో మొగులప్ప, జడ్పీసీఈవో అనిల్ కుమార్, డీఈవో వినోద్‌కుమార్, డీఈవో రాము పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

జిల్లాలో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని టిడబ్ల్యూజిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మట్టూరి నాగేశ్వర్‌రావు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ లేఖనెంబర్ 17/ఎ1/2022-24 డిపిఆర్‌వో శ్రీనివాసరావుకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మూడవ విడత ధరఖాస్తుల పరిశీలన ఈ నెల 5న ఉంటుందని సర్క్యూలర్ విడుదల చేసి తన ఇష్టారీతిన వ్యవహరిస్తూ జర్నలిస్టులతో తగాదాలకు పాల్పడుతున్నాడన్నారు. గతంలో జనగామలో డిపిఆర్‌వోగా పనిచేసి అక్కడి జర్నలిస్టులు ఇతనిపై చేసిన ఆరోపణలు అనేకం ఉన్నా యన్నారు. ఇప్పటికి కూడా శ్రీనివాసరావు అనేక కోర్టు కేసులు ఎదుర్కొంటు న్నాడన్నారు. డిపిఆర్‌వో ప్రవర్తనతో అనేకమంది జర్నలిస్టులు మానసిక వేధనకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో కూడా అవినీతికి పాల్పడ్డాడన్నారు. కలెక్టర్ గారె చైర్మన్‌గా అతనిపై చర్యలు తీసుకొని మూడవ విడత అక్రిడిటేషన్ కమిటీ ద్వారా ధరఖాస్తుల పరిశీలన చేసి అర్హులైన వారందరికి అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్క రించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఫిర్యాదులను స్వీక రించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్క రించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ సమస్య లపై ప్రజల నుండి 89 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వై.వి.గణేష, డిఆర్వో శ్రీనివాస్‌కుమార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వేటగాళ్ల ఉచ్చుకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృత్యువాత..

**మొదటి పేజి తరువాయి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఏరియాలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఆదివారం గ్రేహౌండ్స్ పార్టీ కాటారంకు వచ్చి కాటారం శివారున దిగి 600మీటర్ల దూరంలోని బ్రాహ్మణవాగు పక్క నుండి అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 10:15నిమిషాల ప్రాంతంలో గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ ఆడే ప్రవీణ్(34) వేటగాళ్లు అడవిజంతువుల కోసం అమర్చిన 11కేవీ మెయిన్ లైన్ విద్యుత్ తీగలు ఎడమ చేతి మట్టకు, కుడి కాలు తొడకు పొట్టపై గాయాలై పడిపోగా వెంటనే అంబులెన్స్ ద్వారా భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు



తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు హర్ష, వివాన్‌లు ఉన్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పై అధికారులకు సమాచారం అందించి గ్రేహౌండ్స్ పార్టీ వెంట ఉన్న ఏఆర్ కానిస్టేబుల్(స్పెషల్ పార్టీ) ఎం.లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. మృతుడు ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా సార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామ వాసీగా తెలిపారు. జాతీయ రహదారికి అత్యంత దగ్గరలో ఆనుకొని 11కేవీ విద్యుత్ తీగలకు ఉచ్చులను అమర్చడంపై అటవీ అధికారులు ఏమేరకు విధులు నిర్వర్తిస్తున్నారో పలువురు చర్చించు కోవడం గమనార్హం. గతంలో కూడా వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులకు బలైపోయిన సంఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ఇంత పెద్ద ఎత్తున వేటగాళ్లు ఉచ్చులు బిగిస్తున్నా వారిని పట్టించుకొని చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో

*జనగామ టౌన్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు రెండవ రోజైన సోమవారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సంద ర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 405మంది విద్యార్థులు హాజరు కావాల్సి న ఉండగా 393మంది విద్యార్థులు హాజరు కాగా, 12మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యా ర్థులు 432మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 369మంది విద్యార్థులు హాజరుకాగా, 63మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సి న విద్యార్థులు 162 మంది కాగా, 160మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 368మంది విద్యా ర్థులు హాజరుకావాల్సి ఉండగా 337మంది హాజరు కాగా, 31మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వ హించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామ



పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, డీఈసీ సభ్యులు కె.ఆంజ నేయరాజు జఫర్‌గడ్‌లోని మోడల్ జూనియర్ కాలేజీతోపాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జెఏసీ జఫర్‌గడ్ కళాశాలలను వారు సంద ర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జమాండ్లపల్లి శివారు చంద్రు తండాకు చెందిన ఆంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15సంవత్సరాలు అయిందని



మరణధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మండలం మల్యాల శివారు రేగడితండాకు చెందిన గణేష్ తాను డిగ్రీ పూర్తిచేసి ఉపాధి లేక ఇబ్బందిలో ఉన్నానని తన అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించాలని కోరారు. బయ్యారం మండలం కోటగడ్డకు చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన గేదె మూడు సంవత్సరాల క్రితం మరణించిందని ఇన్సూరెన్స్ అధికారులకు వివరాలు ఇచ్చినా ఇంతవరకు స్పందన లేదని అట్టి ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని కోరారు. గ్రీవెన్స్‌లో మొత్తం 114 ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికై ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీసీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, ఆయాశాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందజేత

**-హర్షం వ్యక్తం చేస్తున్న కుందనపల్లి వాసులు.**

*టేకుమట్ల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని మారుమూల కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందు కున్నట్లు ఆయన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలోని సౌత్ ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి



సుబ్రహ్మణ్యం, కేరళ రాష్ట్ర అధ్యక్షురాలు కళారాణి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ యొక్క అవార్డుకు దేశ నలుమూలల నుండి వేలాది మంది అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ గ్రామీణ స్థాయి నుండి మండల, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు అనేక సందర్భాలలో ప్రజా సమస్యలపై పోరాడుతూ బహుజనుల ముద్దుబిడ్డగా ఎదిగి నందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలోని గ్రామస్తు లందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో అత్యుత్తమైన జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా రాష్ట్ర నాయకులందరకి ప్రత్యేక కృతజ్ఞతలని, రాబోయే రోజుల్లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి**

*ములుగు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :*



ప్రజావాణి దరఖా స్తులను సత్వరమే పరిష్క రించాలని ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా వాణి కార్య క్రమం జరిగింది. గ్రీవెన్స్‌లో మొత్తం 7 దరఖాస్తులు రాగా అందులో 4 రెవెన్యూ, 3 ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ అధికారిణి నాగపద్మజ, ఉపాధి కార్యాలయ అధికారి కుమార స్వామి, పశువైద్య అధికారి డా. విజయ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ అడిషనల్ ఏఆర్ ఎస్పీగా కుమారస్వామి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అడిషనల్ ఎస్పీగా సి.హెచ్ కుమార స్వామి నియమితు లైయ్యారు. ఈ సందర్భంగా సోమవారం బాధ్యతలు స్వీక రించారు. అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్‌జి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కుమార స్వామి గతంలో కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, ఖమ్మం జిల్లా పోలీస్ కార్యాల యాల్లో విధులు నిర్వహించారు.

# విశేష పూజలందుకున్న అభయాంజనేయస్వామి

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఓడవాడ నందుగల శ్రీ అభయాంజనేయస్వామి సోమవారం భక్తులచే విశేష పూజ లందు కున్నారు. అభయాంజ నేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఆలయ అర్చకులు ఉదయం గణపతి పూజ నిర్వ హించారు. అనంతరం అభయాంజ నేయ స్వామివారికి పంచామృతాభిషేకం, అభిషేకాలు, అష్టోత్తర, సహస్ర నామార్చనలు, సింధూరార్చన, ప్రత్యేక హోమాలు నిర్వ హించారు. ఈ సందర్భగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. సాయంత్రం పురవీధుల గుండా హనుమాన్ శోభా యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు గరం గరం

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

టిఎస్ఆర్‌టిసి కార్మికులకు తీపి కబురని గత నెల రోజులుగా రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకరన చెబుతూ రావడం జరిగింది. 2017పిఆర్సి, 2021పిఆర్సి, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ వేగవంతం, ఉద్యోగ భద్రత తదితర అనేక అంశాలపై తీపి కబురు వస్తుందని ఆశపడ్డ ఆర్టీసీ కార్మికులకు నిన్న చేదు అనుభవం ఎదురైందని వరంగల్ రీజినల్ టిఎస్ఆర్‌టిసి కార్మికులు అన్నారు. ప్రభుత్వం కేవలం బాండ్ పైజలు ఇస్తామని ప్రకటించడం తప్ప మరి ఎటువంటి తీపి కబుర్లు లేకపోవడంతో కార్మికులు గరం గరంగా ఉన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడ్డామని కనీసం కొత్త ప్రభుత్వంలోనైనా మా ఆశలు తీరుతాయని అనేక మంది కార్మికులు నమ్మకంతో ఉన్నారు. చేసేదిలేక చివరికి ముఖ్యమంత్రి వద్దకు 14వ తారీఖున కార్మిక వర్గం హైదరాబాద్‌లోని ప్రజావాణి దగ్గరకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టి కార్మికులను వంచించిన విషయం తెలిసిందే, కానీ కొత్త ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా రెండు పిఆర్సి లు, సిసిఎస్, పిఎఫ్ డడబ్బులు, ఉద్యోగ భద్రత, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ, యూనియన్ల పునరుద్ధరణ తదితర అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలతో ఆర్టీసీ కార్మికులు ఉన్నారు. కాబట్టి ఇప్పటికైనా మేడారం జాతరలోపు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.

# మార్కండేయ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని శివభక్త మార్కండేయ జయంతి సందర్భంగా సోమవారం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. పట్టణ ప్రజలందరికి మార్కండేయ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ అధ్వర్యంలో ఎంపిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, అడెపు రవీందర్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఉపాధి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

**రామగిరి-ప్రభాతవార్త :** కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం,కృషి విజ్ఞానకేంద్రం రామగిరి ఖిల్లా మరియు సింగరేణి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వారి సంయుక్త సహకారంతో మహిళలకి మగ్గం డిజైనింగ్ మరియు అద్దకం డిజైనింగ్ మీద శిక్షణాభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం సింగరేణి శిక్షణ హాల్లో ఘనంగా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి జీఎం ఏపిఏ కే వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ మహిళలు ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో మగ్గం డిజైనింగ్ కి ప్రాచుర్యం పెరుగుతుండడంతో ఈ శిక్షణ అనేది మహిళలకి స్వయం ఉపాధి పెంపొందించేందుకు ఒక మంచి అవకాశం అని తెలిపారు. మహిళలకు శిక్షణను పెంపొందించడమే కాకుండా తాము రూపొందించిన వస్తువులని మార్కెటింగ్ చేసే విధంగా సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో మరిన్ని రైతు శిక్షణా కార్యక్రమాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా కింద ముంపు గ్రామ బాధితులకు స్వయం ఉపాధి పెంపొందించుకునేలా చేపడుతామని తెలిపారు. కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞానకేంద్రం గ్రామాలలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి అదేవిధంగా శిక్షణ కార్యక్రమాల గురించి మరియు మహిళలకు స్వయం ఉపాధి పెంపొందించేలా చేపడుతున్న కార్యక్రమాల గురించి అతిథులకు వివరించారు. సింగరేణి అడ్రియాల ప్రాజెక్ట్ కింద ముంపు గ్రామాలైనా పన్నూర్, రత్నాపూర్, ఉప్పాల కాసారం, జూలపల్లి, రచ్చపల్లి, లద్నాపూర్, అక్కెపల్లి, నాగేపల్లి, కన్నాల, నాగారం వంటి పది గ్రామాల ప్రజలు ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల లబ్ది పొందేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ మగ్గం డిజైనింగే కాకుండా చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, సేంద్రియ వ్యవసాయంలో పండ్లు మరియు కూరగాయలు పండించడం మరియు మిర్చి, పసుపు పొడి ల తయారీ యూనిట్లు ప్రారంభించి వాటితో స్వయం ఉపాధి మహిళలకు కల్పించడం వంటి శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జీఎం ఆర్జీ-3 రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం ఏపిఏ డి బైద్య, ఎంఆర్సి రెడ్డి ఏఐటీయూసీ, కోట రవిందర్ రెడ్డి ఐఎన్టీయూసీ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వెంకన్న, వినోద్ కుమార్, బి నవ్య మరియు 50 మంది మహిళలు పాల్గొన్నారు.



## యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

- సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ
- 2 నూతన షావల్స్ యంత్రాల ప్రారంభం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం ఎల్వి. సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఆర్జీ 2 ఏరియా కృషి భవన్ ఇంటర్నల్ పార్కింగ్ యార్డ్ నందు రెండు నూతన షావల్ యంత్రాలను ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత వారం రెండు షావల్స్ తో కలిపి మొత్తం 5 నూతన షావల్స్ ప్రాజెక్ట్ కు అందించడం జరిగిందని, వీటిని సద్వినియోగ పరుచుకొని మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిఎం అన్నారు. టాటా హిటాచి కంపెనీ ద్వారా ఒక్కొక్కటి 4.63 కోట్ల వ్యయంతో 6.5 క్యూబిక్ మీటర్ల బకెట్ సామర్థ్యంతో అధునాతనమైన రక్షణ హంగులతో కొనుగోలు చేసిన రెండు షావల్ యంత్రాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, తుంగ భద్ర, మహానదిగా నామకరణం చేసి ఓసిపి 3 ప్రాజెక్టుకు అందించడం జరిగింది. కార్యక్రమంలోఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, గని మేనేజర్ డి.రమేష్, షవల్స్ సెక్షన్ ఇన్చార్జి విజేందర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి సురేందర్, ఓసిపి 3 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ మహేందర్, టాటా హిటాచి మేనేజర్ శేఖర్ రావు, ఇతర ఓసిపి 3 అధికారులు, ఉద్యోగులున్నారు.



# అర్జీలు రావు.. అధికారులు రారు

- ప్రజావాణికి స్పందన కరువు - కేవలం ఇద్దరు అధికారులు మాత్రమే హాజరు
- నామమాత్రంగా కార్యక్రమం నిర్వహణ - కార్యక్రమం పై ప్రజల్లో సన్నగిల్లిన విశ్వాసం

**కోనరావుపేట, ప్రభావార్త:** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కారం చేసి, పారదర్శంగా పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కానీ ఈ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన తీసుకరావడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఒక వేళ ప్రజావాణిలో సమస్యల పై దరఖాస్తులు చేసుకుంటే, పరిష్కారం మార్గం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం చూపడంతో ప్రజల్లో ఆ కార్యక్రమం పై పూర్తిగా విశ్వాసం కోల్పోయింది. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కాస్త నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు ప్రతి శాఖ నుంచి హాజరు కావాల్సి ఉంటుంది. ఎందుకంటే ఏ శాఖ నుంచి ప్రజలకు సమస్య వచ్చిన వెంటనే అక్కడే అధికారులు పరిష్కరించే విధంగా ఉంటుంది. కానీ ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం ఒకటి ఉందనే విషయాన్ని మరిచిపోయారు. అదేవిధంగా అధికారులు సైతం విధిగా ప్రజావాణికి హాజరు కావాల్సి ఉండగా, అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎందుకంటే కార్యక్రమానికి హాజరు కాని అధికారుల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, దీనిని పకడ్బందీగా నిర్వహించే అధికారి పట్టించుకోకపోవడం ప్రభుత్వ లక్ష్యం కాస్తా నీరుగారిపోతుంది. దీంతో ఈ కార్యక్రమానికి మాత్రం కేవలం ఇద్దరు, ముగ్గురు అధికారులు మాత్రమే హాజరు అవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మాత్రం తహసీల్దార్‌తో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వ్యవసాయ శాఖ ఏఈవోలు మాత్రమే హాజరయ్యారు. దీనికి తోడు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ఎందుకంటే కార్యక్రమం మీద మండల ప్రజలకు అవగాహన లేదా.. లేకా దరఖాస్తులు ఇస్తే, సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే నేపంతో ముందుకు రావడం లేదా అనే అనుమానాలు వస్తున్నాయి. ఏది ఏమైనా గత కొంత కాలంగా ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా నడుస్తుంది. దీనికితోడు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న మండలం కావడం వల్ల తహసీల్దార్‌లో నిర్వహించే ప్రజావాణి కంటే, కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి వెళ్లితే, సత్వరమే సమస్య పరిష్కారం అవుతుందనే ఉద్దేశ్యంతో ప్రజలు అక్కడి వెళ్లుతున్నారు. దీంతో ఒక్కడే జరిగే కార్యక్రమానికి క్రమంగా ప్రజలు తగ్గడం జరిగింది. ఒక వేళ ఈ ప్రజావాణిలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ప్రజావాణిని మండల కేంద్రంలోనే పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలన కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారందరూ వాటిని వినియోగించుకోవాలని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు. సోమవారం పెద్దపల్లిలోని భూంనగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పేదరికం తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో వివిధ కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్.మధుమోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, వార్డు కౌన్సెలర్, సంబంధిత అధికారులు, మెప్మా పిడి అర్బన్ రజనీ, ఎంఎల్ హెచ్‌పి నవ్య, మెప్మా సిబ్బంది, మహిళలు, ఆశా వర్కర్లు, ఆర్‌పిలు, మెడికల్, మున్సిపల్, పోస్టాఫీస్, గ్యాస్ ఏజెన్సీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అభినందించి, వారికి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో సైతం జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. జీసీడీవో కవిత, సోషల్ ఫోరం ప్రెసిడెంట్ మార రమేష్, సభ్యులు జె.సత్యనారాయణ, ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్ రెడ్డి, సరోజ, శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 40 కోట్ల 33లక్షల విలువ గల 431 ఉపాధి హామీ పనులు మంజూరు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 40 కోట్ల 33 లక్షల విలువ గల 431 జాతీయ ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసేందుకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 40 కోట్ల 33లక్షల అంఛనా వ్యయంతో 431 సిసి రోడ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని తెలిపారు. మంథని మండలంలో 8 కోట్ల 17లక్షల విలువ గల 88 సిసి రోడ్ల నిర్మాణ పనులు, కమాన్‌పూర్‌లో 2 కోట్ల 1లక్షల విలువల గల 30 సిసి రోడ్డు పనులు, రామగిరిలో 4 కోట్ల 98లక్షల విలువ గల 51 సిసి రోడ్ల నిర్మాణ పనులు, మంథని ముత్తారంలో 6కోట్ల 55 లక్షల విలువల గల 65 సిసి రోడ్ల నిర్మాణ పనులు, అంతర్గాం మండలంలో 2కోట్ల 63లక్షల విలువ గల 12 సిసి రోడ్ల నిర్మాణ పనులు, పాలకుర్తిలో 3 కోట్ల 79లక్షల విలువ గల 24 సిసి రోడ్ల నిర్మాణ పనులు, ధర్మారంలో 2కోట్ల 60లక్షల విలువ గల 24 సిసి రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి మండలంలో 2కోట్ల 25లక్షల విలువగల 31 సిసి రోడ్ల నిర్మాణ పనులు, సుల్తానాబాద్‌లో కోటి 85లక్షల విలువ గల 29 సిసి రోడ్ల నిర్మాణ పనులు, ఓదెల మండలంలో కోటి 85లక్షల విలువ గల 21 సిసి రోడ్ల నిర్మాణ పనులు, శ్రీరాంపూర్‌లో కోటి 50లక్షల విలువ గల 24 సిసి రోడ్ల నిర్మాణ పనులు, ఎలిగేడు మండలంలో కోటి 20లక్షల విలువగల 16 సిసి రోడ్ల నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు వివరించారు.

# జిల్లా అధికారులు అందరూ ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలి





**- ప్రజావాణి కార్యక్రమానికి 212 అర్జీలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రతి సోమవారచం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 212 మంది నుండి అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటయ్య సర్వే నెంబర్ 714లోని తన భూమిని ఆక్రమించుకున్నారని దానిని ఇప్పించాలని, మంకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన రాజయ్య పెన్షన్ మంజూరికై, చొప్పదండి మండలం కేంద్రానికి చెందిన శారదా మరుగుదొడ్డి మంజూరు అయినది కానీ డబ్బులు ఇవ్వడం లేదని, బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య ఆటో ఫైనాన్స్ వారు డబ్బులు చెల్లించిప్పటికి తన ఆటో తీసుకోని వెళ్లారని దరఖాస్తు చేసుకోగ సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 212 ఫిర్యాదులను స్వీకరించగా అందులో పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 7, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 34, డిఈఓకు 6, జిల్లా వ్యవసాయ అధికారి 3, ఆర్డిఓ కరీంనగర్ 18, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 11, కొత్తపల్లి తహసిల్దార్‌కు 10 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 123 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత

**- అధికారులు పరిష్కార మార్గం చూపాలి - ప్రజావాణి ఫిర్యాదులు 37**

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అదికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

# స్లాట్ల దోపిడి దుకాణం బంద్

**- తాళం వేయించిన తహసీల్దార్ - కరెంట్ కట్ చేయించిన వైనం**

**- కరెంట్ బిల్లులు రికవరీ చేస్తామన్న అధికారులు**




**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా భూ యజమానుల వద్ద అధికంగా డబ్బులు వసూల్ చేస్తూ, తన జేబులు నింపుకుంటున్న వ్యక్తి పై రెవెన్యూ అధికారులు కోరడ ఝుళిపించారు. స్లాట్ల పేరిట దోపిడికి పాల్పడమే కాకుండా ఏకంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి ఉచితంగా కరెంట్‌ను రెండుళ్లుగా వాడుకుంటున్న ఘటన పై ఈ నెల 9న 'స్లాట్ల పేరిట దోపిడి' అనే కథనం వార్త పత్రికలో ప్రచురితమైంది. దీని పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, తహసీల్దార్ జయప్రకాష్‌రావుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెంటనే కార్యాలయంకు తాళం వేయమని నిర్వహకుడికి ఆదేశాలు జారీ చేసి, అక్రమంగా వాడుకుంటున్న కరెంట్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయప్రకాష్‌రావు మాట్లాడుతూ ఆన్‌లైన్ సెంటర్లలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూల్ చేస్తే, వెంటనే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా అధికారులకు డబ్బులు ఇవ్వాలని, ఏవరైనా డిమాండ్ చేస్తే, వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. రెండేళ్లుగా అక్రమంగా తహసీల్ కార్యాలయం నుంచి వాడుకుంట్ను కరెంట్‌కు బిల్లును నిర్వహకుడి వద్ద నుంచి వసూల్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.



అదేవిధంగా ఇక్కడి నుంచి డబ్బా దుకాణంను తీసి వేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇన్ని రోజులు అక్రమంగా అధికంగా స్లాట్ల పేరిట డబ్బులు వసూల్ చేసిన వ్యక్తి పై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల మండల ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు.






## రాష్ట్ర స్థాయి అవార్డులకు

# మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**- దరఖాస్తులను ఫిబ్రవరి 17 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలి**

**- జిల్లా సంక్షేమ అదికారి ఎం.సరస్వతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అవార్డులకు నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది కూడా రాష్ట్రస్థాయి ఎంపికకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన ఔత్సాహికులైన మహిళలు దరఖాస్తులను ఈనెల 17 సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు సమర్పించాలని కోరారు. అన్ని పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌లో

# ఈవీఎం వివి ప్యాడ్‌ల మొదటి స్థాయి తనిఖీ

**- మాక్ పోల్ 14న - అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**కరీంనగర్, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఈవిఎం, వివి పాట్స్‌ల ఎఫ్ఎల్‌సి మొదట స్థాయి ప్రక్రియ మాక్ పోలింగ్ ఫిబ్రవరి 14న నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. ఈవిఎంలను భద్రపరచిన గదులను సోమవారం అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో చేపడుతున్న ఎఫ్ఎల్‌సి, ఎన్నికల ఏర్పాట్లను ఈసీఐ నిబంధనల ప్రకారం ఎఫ్ఎల్‌సి నిర్వహణ, ఈవీఎం బ్యాలెట్ యూనిట్(బియు), కంట్రోలింగ్ యూనిట్(సియు), వివిపాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఫిబ్రవరి 14 బుధవారం రోజున రాజకీయ పార్టీల సమక్షంలో ఇంజనీర్ల బృందంతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి ఏ.సత్యనారాయణ రెడ్డి, ఎంఐఎం ప్రతినిధి సయ్యద్ ఇబ్రహీం, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణతో పాటు

# కుటుంబం క్షేమం కోసం హెల్మెట్ ధరించండి

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రతి వాహనదారుడు ట్రాపిక్ నియమాలు తప్పని సరిగా పాటించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. జాతీయ రోడ్ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యలో పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబ్కేదర్, నేతన్న చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనదారులు చేసే చిన్నచిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ట్రాపిక్ నిబందనలు పాటించడం తన వంతు బాధ్యతగా గుర్తించుకోవాల్సిన అవసరం వుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు తలకు గాయం కావడం వలన ద్వీచక్ర వాహనదారులు మరణించడం జరగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ రఘుపతి, ట్రాపిక్ ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి వేడుకలు

### - చేనేత సంఘం ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం



**జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో సోమవారం చేనేత సహాకార సంఘం, పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయస్వామి జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా చేనేత సహాకార సంఘం భవనం వద్ద మార్కండేయ స్వామి చిత్రపటానికి పద్మశాలి కులస్తులు పూలమాలలతో సర వ్వంగా సుందరంగా ఆలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సృష్టిలో శివభక్తుడైన మార్కండేయుడు భక్తితో మానవాళికి సన్మార్గంలో జీవించడం ఎలా అన్న అంశంపై మానవాళికి ఆదర్శప్రాయుడిగా నిలిచిన మహానీయుడు మార్కండేయ స్వామి అని వక్తలు కొనియాడారు. శివలింగాన్ని పుష్పాలతో అలంకరించి, రథంపై పెట్టి హుజురాబాద్ పట్టణ పురవీదుల గుండా చేనేత సహాకార సంఘం, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామి వారిని ఘనంగా నిర్వహించారు. జై మార్కండేయస్వామి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సహాకార సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరిలు మాట్లాడుతూ పద్మశాలి వంశానికి మార్కండేయుడు మూల పురుషుడని, ఆయనను శ్రీమన్నారయుని అంశంగా పూజిస్తారన్నారు. వేద శాస్త్రాలలో పేర్కొనబడిన విధంగా పద్మశాలి వంశానికి మూలపురుషుడైన స్వామి వారిని పూజించిన, దర్శించుకున్న సకల శుభాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మంచికట్ల వెంకటయ్య, మండల సత్యనారయణ, కుడికాల ప్రభాకర్, మంచికట్ల సుమలత, సబ్బని రాజేందర్, వెంకట్రాజం, శివాజీ, విడపు రాజు, రఘుపతి, మంచికట్ల కోటిలతో పాటు వందలాది మంది పద్మశాలి కులస్తులు పాల్గొనగా, స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద జయంతి సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హుజూరాబాద్ వార్త



### కమనీయం... కడు రమనీయం...

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం కడు రమణీయంగా జరిగింది. వేద పండితులు డింగిరి ప్రవీణాచార్యులు, ఎలుబాక ఫణిశర్మ, దేశ్‌ముఖ్ విజయ్ శర్మ, నరేందర్ శర్మ, భార్గవ్ శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తకంగా వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ పునర్ నిర్మాణం చేసుకుని సంవత్సరం కాలం పూర్తి చేసుకుని ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పుర వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, ముదాం తిరుపతి, పంజాల అనిల్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రామన్న, కట్టుకోజుల మహేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల ధర్నా..

## పారిశుధ్య పనులు నిలిపివేత



**జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ క్యాడర్‌లలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికులు మూడు నెలలుగా జీతాలు లేక అష్టకష్టాలు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్యల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో కార్మికులు నాలుగు రోజుల క్రితం కమీషనర్‌కు సమ్మె నోటీసు అందజేసి సోమవారం విధులను బహిష్కరించి, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. మున్సిపల్ కార్మికుల గోడును వినడానికి కమీషనర్ సమ్మయ్య సమయం ఇవ్వడంతో కార్మికులు రెక్కాడితే గానీ.. డొక్కాడని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను కమీషనర్ సమ్మయ్య ముందు ఎకరువు పెట్టుకున్నారు. ఇప్పటికి అప్పులు చేసి, మూడు మాసాలు పొట్టకడుపుకున్నామని, ఇక గడ్డు సమయం ఏర్పడిందని, కార్మికులు కమీషనర్‌కు తమ ఆవేదనను వెల్లబుచ్చుకున్నారు. మున్సిపల్ కార్మికుల స్థితిగతులను అర్థం చేసుకున్న చైర్మన్, కమీషనర్లు రెండు రోజులలో కార్మికులందరికి జీతాలు అందేలా చర్యలు తీసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. పారిశుద్య పనులు నిలిచిపోతే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని, మానవీయకోణంలో ఆలోచనలు చేసి, విధులలో చేరాలని కమీషనర్ విజ్ఞప్తి మేరకు కార్మికులు సమ్మెను విరమించారు. 2-3 రోజులలో జీతాలు రాని యెడల తిరిగి మళ్లి ధర్నా చేయడం జరుగుతుందని కార్మికులు ముందస్తుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎండి అజ్జు, సరోజన, సమ్మక్క, క్రాంతి కుమార్, రాజేశ్వరిలతో పాటు వందమందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా నక్షత్ర కుండాత్మిక మహాయాగం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో పవిత్రోత్సవ సహిత పుష్కర బ్రహ్మోత్సవాలలో అత్యంత వైభవంగా లోక కళ్యాణార్ధం 27 నక్షత్రాలకు ప్రీతిగా నక్షత్ర కుండాత్మిక మహాయాగం సోమవారం వైభవంగా జరిగింది. పీఠాధిపతులు నమిలకొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి వచ్చిన సుమారు 246 జంటలతో యజ్ఞాన్ని నిర్వహించారు. సాయంత్రం శకతోత్సవం జరిగింది. అనంతరం అన్నదానం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ దాచేపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సుజాత కిషన్ రెడ్డి తో పాటు ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### హీరో సుమన్ చేతుల మీదుగా

## ఇనిగాల మొగిళికి బెస్ట్ కరాటే మాస్టర్ అవార్డ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిళి గత 30 సంవత్సరాలుగా మార్షల్ ఆర్ట్స్‌లో దాదాపు పదివేల మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినందుకు గాను, కనీసం 70 క్యాంపులతో ఎంతో మందికి శిక్షణ ఇచ్చినందుకు గాను ఈ సంవత్సరం బెస్ట్ మాస్టర్‌గా ఇనిగాల మొగిళి ని ఎంపిక చేశారు. నర్సంపేటలో జరిగిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటుడు మార్షల్ ఆర్ట్స్ లెజెండ్ సుమన్ చేతుల మీదుగా ఉత్తమ టైక్వాండో మాస్టర్ 2024 అవార్డును ఇనిగాల మొగిళి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ మాస్టర్లు, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, కన్నూర్ గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకులు ఇనిగాల మొగిళికి శుభాకాంక్షలు తెలిపారు.

### చదువు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది

## పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని చదువులో రాణించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటారని, చదువే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అన్నారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో హైస్కూల్ లో విద్యార్థుల చదువుని దృష్టిలో ఉంచుకుని రెండు మాసాల క్రితం ఉపాధ్యాయులకు అదనంగా బండారి రమ్యను విద్యా వాలంటరీగా ఏర్పాటు చేశారు. 10వ తరగతి విద్యను అభ్యసించే విద్యార్థులు ఈ పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధిస్తే రూ. 5000, రెండో ర్యాంకు రూ. 2500 నగదును విద్యార్థులకు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గండి రంజీత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, డాక్టర్ గోపి, పల్లె సంపత్ గౌడ్, తాటిగంటి వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు చైతన్య, దేవదాస్, ప్రకాష్, శ్రీనివాస్, నరహరి ప్రేమలత, శ్రీధర్, శ్రీమన్నారాయణ, రజిత తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎంపిడివోకు ఆత్మీయ సన్మానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇంతకాలం జమ్మికుంట ఎంపిడివో గా విధులు నిర్వహిస్తున్న ఎంపిడివో కల్పన బదిలీపై వెళ్తున్న సందర్భంగా జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట ఎంపిడివోగా ప్రజలకు సేవలు అందించిన ఎంపిడివో కల్పన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా హన్మకొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ ఆధ్వర్యంలోజమ్మికుంట మండల ఎంపిటిసిలు, తాజీ, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, ఎంపిటిసిలు తాజా, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమ్మక్క జాతర ఏర్పాట్లను

## పరిశీలించిన నియోజకవర్గ కాంగ్రెస్ నేత

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లిలోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిథి బిల్డర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డితో పాటు వీణవంక మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అనూష సతీష్ గౌడ్, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, సతీష్, విద్యాసాగర్, మద్దుల ప్రశాంత్, సమ్మిరెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ప్రతీ ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలి



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం తాను ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలో గెలుపొందిన మొదటి విజేత రాయల్ ఛాలెంజర్ టీంకు 5వేల రూపాయలు, ట్రోఫీ, రన్నర్ అప్‌గా నిలిచిన రేంజర్ టీంకు 2500 రూపాయలు, ట్రోఫి అంతయ్య అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన మాజీ జడ్పిటిసి కోడి అంతయ్యను, అందుకు సహకరించిన మాజీ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులను క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రమేష్, ఎంపిటిసి సభ్యులు గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు మహేష్, చిరంజీవి, అమర్ రావు, అబూబాకర్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలి



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

10వ తరగతి విద్యార్థులు కష్ట పడి చదివి, మంచి మార్కులు సాధించి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని మాజీ సర్పంచ్ మాట్ల మధు అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో సాయంకాలం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ మాట్ల మధు అల్పాహారం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేస్తున్న మాట్ల మధుకు ప్రధానోపాధ్యాయురాలు అనురాధ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, ఎంపిపి వెంకట్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గణేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ అబ్బాడి అనిల్ రెడ్డి, అబ్బాడి తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫిషరీస్ అధికారిని కలిసిన కాంగ్రెస్ నేత ప్రశాంత్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

జిల్లా ఫిషరీస్ అధికారి శివ ప్రసాద్‌ను జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రశాంత్ వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## మార్కండేయక స్వామికి ఘనంగా జలాభిషేకాలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి జలాభిషేకాలు నిర్వహించారు. మార్కండేయక స్వామి జయంత్యుత్సవ 32వ వార్షిక ఆరాధన మహోత్సవం సందర్భంగా శివ లింగ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఉదయం సుప్రభాత సేవ, ధ్వజారోహణము, శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం,నవగ్రహ మండలారాధన, ప్రధాన కలశ స్థాపనము కార్యక్రమాలు నిర్వహించి, స్వామికి మానేరు నది నుంచి జలాలను తీసుకు వచ్చి భక్తులచే జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పురవీధుల గుండా మార్కండేయ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు తదితరులున్నారు.

## ఎస్సీ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఎస్సీ యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు కల్పించి, శిక్షణ అనంతరం ఉపాధి కల్పించే విధంగా శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యనిర్వహక సంచాలకులు పి.రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన ఎస్సీ యువతీ, యువకులకు గోదావరిఖనిలో సిఆర్ఎం నాన్ వాయిస్, సిఆర్ఎం వాయిస్ కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిక్షణ అనంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తుతోపాటు ఇంటర్ పాస్ మెమో, ఒరిజినల్ టిసి, కుల, ఆదాయ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ ఫొటోలు 5 తీసుకొని 16 ఫిబ్రవరి లోపు ప్రతి మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ నందు, లేదా జిల్లా కేంద్రంఓలని కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో రూం నెంబర్ 232లో గల ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందు సమర్పించాలని, మరిన్ని వివరాలకు ఫోన్ రెంబర్ 9059386238, 9493003270లలో సంప్రదించాలని పి.రవికుమార్ రావు ఆ ప్రకటనలో కోరారు.

## గీత కార్మికులకు కుల వృత్తి కార్డుల పంపిణీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కల్లు గీత వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు గీత కుల వృత్తి కార్డులు దోహద పడుతాయని గౌడ సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ అన్నారు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన 15 మంది గీత కార్మికులకు కుల వృత్తి కార్డులను ఆదివారం గౌడ సంఘం అధ్యక్షులు కోట సమ్మయ్య గౌడ్ పంపిణీ చేశారు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు కుల వృత్తి కార్డులు తప్పకుండా కలిగి ఉండాలని, గుర్తింపు కార్డు ద్వారానే గీత కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన గీత కార్మికులు గీత కులవృత్తి కార్డులు పొందినట్లయితే సమీప గౌడ సంఘం అధ్యక్షుని తీర్మాణ పత్రంతో ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదిస్తే గీత కుల వృత్తి కార్డు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన గీత కార్మికులు ఎవరైనా కార్డులు పొందనట్లయితే వారి స్థిర నివాసం, ఆధార్ కార్డు పత్రాలతో తనను సంప్రదించాలని, కార్డు పొందని గీత కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, తిర్రి తిరుపతి, భూషణవేణి వేణు గౌడ్, గంగాధరి అంజయ్య, తిర్రి రాజు, భూషణవేణి వెంకటేశం, తిర్రి సుధాకర్ గౌడ్, బొబ్బిలి రాజమౌళి గౌడ్, తిర్రిసుధాకర్ గౌడ్, తిర్రి శంకర్ గౌడ్, తిర్రి నాగేష్ గౌడ్, తిర్రి రఘు గౌడ్, సమ్మయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## యైటింక్లయిన్‌కాలనీలో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూజారి మిట్టపలట్లి రాయమల్లు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మార్కండేయ మహర్షి సంస్కృతిని, పద్మశాలీల కులదైవమైన శ్రీ భక్త మార్కండేక మహా ఋషి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, దుబ్బ కుమారస్వామి, చిందం రాజేందర్, దువ్వ శ్రీనివాస్ తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టిఉ కార్యాలయంలో సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమ్మెను, గ్రామీణ బంద్‌ను సింగరేణి, ఎన్టీపీసీ తదితర పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌సిసిడబ్ల్యూయు ఐఎఫ్‌టియు రామగుండం రీజియన్ ఉపాధ్యక్షురాలు బండ పద్మ, నాయకులు ఎం.కాంతయ్య, డివిజన్ కార్యదర్శి వి.రాజనర్సు, సదానందం తదితరులున్నారు.

## దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంఓల ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త, గ్రామీణ బంద్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో 16న దేశ వ్యాప్త సమ్మె లో జిల్లాలోని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోఅన్నల్దాస్ గణేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, లింగంపల్లి కృష్ణవేణి, వర్కోలు మల్లయ్య, అంజయ్య, రవీందర్, చంద్రం, అనిల్, రాములు, అశోక్, ఎల్లం, బుధవ్వ, లక్ష్మి లున్నారు.

# జిల్లా ప్రజలను మోసగించేందుకు కెసిఆర్ సభ పెడుతుండు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త):*

జిల్లా ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పట్టణంలో ఈనెల 13వ తేదిన నల్లగొండ పట్టణంలో బహిరంగ సభ పెడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగునీరు కోసం 2008లో 600కోట్లతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చొరవతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం ప్రారంభించారని 90శాతం పూర్తయిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎస్ఎల్‌బిసికి నిదులు కేటాయించకుండా మీనవేశాలు లెక్కించారని విమర్శించారు. ఎక్కడ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరు వస్తదో అని దాన్ని నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేది ఉదయం 10 గంటలకు గడియారం సెంటర్‌లో మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎల్ఈడి ద్వారా ప్రజలకు రైతులకు వివరిస్తామని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తది. 100 రోజుల్లో 6 గ్యారెంటీలని అమలు చేస్తామని ఇప్పటికే 2 గ్యారెంటీలు అమలు చేశామని మరొక రెండు ఈ నెలలో అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండలో సభ ఎందుకు పెడుతున్నారో వారికే అర్థం కావట్లేదని పేర్కొన్నారు. కృష్ణా నది నుండి ఆంధ్రప్రదేశ్ వారికి నీటిని ఇచ్చింది కెసిఆర్ అందరికి తెలుసని చెప్పారు. జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లా ప్రాజెక్టును కుర్చి వేసుకొని అభివృద్ధి చేస్తా అని చెప్పి నల్లగొండని ఆగం



చేసి మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని మాజీ సిఎం కెసిఆర్ నల్లగొండ వస్తున్నాడని విమర్శించారు. కృష్ణ నీళ్ళతో రాయలసీమని రతనాల సీమ చేస్తానని ఎలా అన్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభ ఎందుకు పెడుతున్నారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని గత ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో చిత్తుగా ఓడించిన వారి బుద్ధి వస్తలేదని విమర్శించారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల లబ్ది కోసమే ఈ సభ పెడుతున్నారు. నల్లగొండ ప్రజలకు మంగళవారం గడియారం సెంటర్‌లో ఎల్ఈడి స్క్రీన్‌లు పెట్టి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జుకూరి రమేష్, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి జులకంటి ధనలక్ష్మి, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్, యూత్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్, జహంగీర్ బాబా, సైదిరెడ్డి, వెంకన్న, రామకృష్ణ, నాగిరెడ్డి, షబ్బీర్ బాబా, శ్రీను, దాసరి, విజయ్, అజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండలో జరిగే కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

*వలిగొండ (ప్రభాతవార్త):*

కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడడం కోసం నేడు నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని భువనగిరి నియోజకవర్గ ఇంచార్జీలు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కేవీ రామకృష్ణరావులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తుమ్మల వెంకట్ రెడ్డి అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ బహిరంగ సభ పెడుతుండగానే అసెంబ్లీలో కృష్ణావాటర్ బోర్డుపై సమావేశం నిర్వహించడం, ఇది బీఆర్ఎస్ పార్టీ మొదటి విజయం అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా ప్రతిపక్షంపై బురద జల్లడం అవివేకమని, తెలంగాణ తల్లి ఇగ్రహంలో మార్పు చేయడం అనడం, చార్మినార్‌ను తొలగించడం అనే దానికి అర్థం తెలియని పాలకులు కాంగ్రెస్ పార్టీ పాలకులని ఎద్దేవా చేశారు. ప్రగతి భవన్‌ను



ప్రజాభవనం చేయడం ఇలాంటి మార్పులు అవేకమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడి శిషుడని, తెలంగాణని ఆంధ్రలో కలిపే కుట్ర జరుగుతున్నట్లుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. నల్లగొండ జిల్లా అన్ని విధాలుగా వెనుకబడినదని, వలిగొండ మండలం సంకిశాలలో పల్లె నిద్రా చేసి సమస్యను తెలుసుకొని, ఫ్లోరిన్ రహిత జిల్లాగా మార్చాలని నల్లగొండ ప్రాంతానికి త్రాగునీటిని కృష్ణానది, గోదావరి నది నుండి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు అందించి, ఫ్లోరిన్ రహిత జిల్లాగా మార్చింది కేసీఆర్ అని గుర్తుకు కాంగ్రెసోళ్ళు తెచ్చుకొని, కేసీఆర్ నల్లగొండకు భరాభర్ వస్తాడని, బరాభర్ సభ నిర్వహిస్తాడని, రూ.2 లక్షల మంది తో సభ జరుగుతుందని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి దమ్ము ఉంటే సభను ఆపమని సవాల్ విసిరారు. కేసీఆర్ నిర్వహించే సభను ఆపే ధైర్యం రాష్ట్రంలో ఎవ్వరికి లేదని అన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించాలి కాని ప్రతిపక్ష నాయకులపై కక్ష సాదింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, డేగల పాండు, పడమటి మమత, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, ఆయిటిపాముల సత్యనారాయణ, పబ్బు స్వామి, వెంకటరమణ, సలీం హైసోజ్, ఆయిటి పాముల రవీంద్ర, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*

బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రిలో మంజూరైన మెడికల్ కాలేజీను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తీసుకెళ్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. యదాద్రిలో మంజూరైన కాలేజీని యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాలో స్థలాన్ని పరిశీలించినట్టు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరంలో యాదాద్రిలో మంజూరైన కాలేజీని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు నిర్మించలేదని అన్నారు.



యాదాద్రిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణం కచ్చితంగా చేపట్టి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, నాయకులు బొల్లారం జగదీష్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు భవనం కోసం తనవంతు సహకారం : ఎమ్మెల్యే

*బీబీనగర్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు భవనం కోసం ఆ సంఘం అధ్యక్షులు మీసాల నర్సింహ ఆధ్వర్యంలో ఇటీవల ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకూరి రవి, పోడిశెట్టి శ్రీనివాస్, పద్మ చరణ్, రాజ్, సంకూరి రాజు, తోట మహేష్, సంకూరి సాయిరామ్, తోట హరికృష్ణ, మీసాల శంకర్, శేఖర్, పద్మ, సాయి, చందర్, సంకూరి అనిల్, రాజేష్, శివ తదితరులున్నారు.

# సినీ పక్కీలో.. వృద్ధురాలి మెడలో నుంచి బంగారు ఆభరణాల చోరీ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)*

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దేశగోని బాల నర్సమ్మ(85) వృద్ధురాలు చిట్యాలలో ఉన్న తన సమీప బంధువ ఇంటికి వెళ్తున్న క్రమంలో చిట్యాల బస్టాండ్‌లో బస్సు దిగింది. ఆమె మెడలో బంగారాన్ని చూసిన గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని వెలిమినేడు గ్రామ



సమీపంలోకి తీసుకువచ్చారు. మోటార్ సైకిల్‌పైనుంచి దింపి కొట్టారు. ఆమె మెడలో ఉన్న బంగారాన్ని దొంగిలిస్తున్న క్రమంలో వృద్ధురాలు గట్టిగా అరిచింది. అక్కడి నుంచి దుండగులు పరారు అయ్యారు. బాల నర్సమ్మ ఇంకా రాకపోవడంతో బంధువులు వెతుకుతున్న తరుణంలో పెద్దకాపర్తి సమీపంలో కనిపించింది. తనను ఇద్దరు మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని ఇక్కడికి వచ్చి తనను కొట్టి బంగారాన్ని అపహరించారని తెలుపగా వెంటనే బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సురేష్

*నాగారం (ప్రభాతవార్త):*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుద్దేటి సురేష్ ఎన్నికైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కే.హరీష్, ఉపాధ్యక్షులు ఎస్.కే.అశ్రక్, బి.సంతోష్, కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, సహాయ కార్యదర్శి బుర్రి రమేష్ రెడ్డి, కోశాధికారి చామల నరేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగరాజులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్నకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబుకి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్‌కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్యకి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



## పద్మశాలి ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పద్మశాలీయుల ఆరాధ్య దైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొంది, విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను అందుకున పలు శాఖలు, సంస్థలలో పని చేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్యఆ ధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఆడేపు శారద నిలయంలో సింగరేణి ఉత్తమ ఉద్యోగి ఈగ చంద్రయ్య మల్లేశ్వరీ దంపతులను, ఎఎస్ఐ ఆడేపు శారద సతీష్ దంపతులను, రామగుండం ఎన్టీపీసీ సబ్ ఇంజనీర్ కొలిపాక నగేష్‌ను, సబ్ ఆఫీసర్ బండి శ్రీనివాస్‌ను, ఆర్టీసీ బస్సు డ్రైవర్ బండి శ్రీనివాస్‌ను, ఎన్టీపీసీలో పదవీ విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్‌ను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫొటో జ్ఞాపికతోపటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్షులు సారయ్య



మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ఆడేపు శారద, సహాయ కార్యదర్శి కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిమల్ల సత్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాటికొండ శంకర్, శివ, రామకృష్ణ, కెఎస్.వాసు, స్వప్న, దీప్తి, రీషిత తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం రాంచీలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎంపిఎఫ్‌లో జరిగిన 900 కోట్ల కుంభ కోణం గురించి సిబిఐ ద్వారా జరిపించాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనికార్మికుల భవిష్య నిధి భద్రంగా ఉంచుకోవడం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, పరిశ్రమలలో భవిష్య నిధిని దేశంలో ప్రతి కార్మికునికి భరోసాగా ఉండే భవిష్య నిధిపై కుంభ కోణాలకు పాల్పడిన అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## మూడపల్లిలో శ్రమదానం

చందుర్తి, ప్రభాతవార్త.



ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సోమవారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి దుర్గ రాజు ఆధ్వర్యంలో గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

– మండల అభివృద్ధిలో ఎంపిడిఓ పాత్ర కీలకం

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్‌లు అన్నారు. చందుర్తి ఎంపిడిఓ రవీందర్ బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్లగా, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణలు సహజమేనని అన్నారు. ఎంపిడిఓ రవీందర్ వృత్తిలో ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి మెలిసి ఉండేవారని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల పాటు మండల అభివృద్ధికి ఎంపిడిఓ రవీందర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ ప్రదీప్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎపిఓ రాజయ్య, వైస్ ఎంపిపి అబ్రహ్మం, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, నాయకులు పులి సత్యం, పోతరాజు నగేష్, దేవస్వామితోపాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముత్తారం తహశీల్దార్‌గా పి.సుమన్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల తహశీల్దార్‌గా పి.సుమన్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన బండి రాజేశ్వరీని కలెక్టరేట్ ఇ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి ముత్తారం తహశీల్దార్‌గా పి.సుమన్‌ను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, త్వరలో నూతన తహశీల్దార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## బదిలీపై వెళ్తున్న ముత్తారం ఎంపిడిఓ ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ఎంపిడిఓ విధులు నిర్వహిస్తున్న కలికోట శ్రీనివాస్ రాజన్నసిరిసిల్ల జిల్లాకు ఇటీవల బదిలీ అయ్యాయి. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య అధ్యక్షతన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్‌ను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. మండలంలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, ఎంపిఓ బైరి వేణుమాదవ్, కారోబార్లు జక్కుల మల్లికార్జున్, ఎన్‌రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ తదితరులున్నారు.

## మెగాస్టార్ చిరంజీవిని కలిసిన చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మెగాస్టార్ చిరంజీవికి దేశ ద్వితీయ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ రావడం పట్ల ఆయన అభిమాని, పెద్దపల్లి జిల్లాకు చెందిన చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యా సాగర్ రావు సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ రావు మాట్లాడుతూ సినీ హిరోగా ఇప్పటికే అనేక అవార్డులను అందుకున్న చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావడం అభిమానులకు నిజంగా గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం నాడు మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. చిరంజీవినికలిసిన వారిలో యువత నాయకులు సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, కడమంచి శివ, తాళ్ల కల్యాణ్ తదితరులున్నారు.

## కొండూరికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



నేషనల్ కో ఆపరేటీవ్ డెవలప్‌మెంట్ కౌన్సెల్, బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ కౌన్సెల్ మెంబర్‌గా నాఫ్స్ కాబ్, టెస్కాల్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు నామినేట్ అయిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులటు పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఫోరం కన్వీనర్ టి.కిషన్ రెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు కృష్ణా రెడ్డి, అధ్యక్షులు బండ నర్సయ్య, పెద్దూర్ సొసైటీ అధ్యక్షులు జిల కిషన్, రమణా రావు తదితరులున్నారు.

## ఎంపిడిఓ రమాదేవికి సన్మానం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రమాదేవిని గూడూరు మాజీ సర్పంచ్ చాకలి రమేష్ సన్మానించారు. జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా భారత దేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రి బాయి పూలే చిత్ర పటాన్ని ఎంపిడిఓ రమాదేవికి అందజేశారు. మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షిస్తూ సన్మానించి, సత్కరించడం జరిగిందని సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి శ్రీనివాస్, శ్రావణ్, దేవరాజు, అంజయ్య తదితరులున్నారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి కృష్ణ జలాలతో రాజకీయం చేస్తున్న కెసిఆర్ - జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణ జలాలతో రాజకీయం చేస్తున్నాడని జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెపార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజుతోకలసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు కాళేశ్వరం ప్రాజెక్టుపేరుపైన వందల కోట్ల అవినీతి చేశారని వారు చేసిన అవినితీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందు ఉంచుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోజరిగి అవినీతిని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు చూపించటానికి మేడిగడ్డకు ఈనెల 13న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తుంటే దానిని కప్పిపుచ్చటానికి కృష్ణ జలాల రాజకీయం చేస్తున్నాడని కృష్ణ జలాల వినియోగంలో దొంగే దొంగాఅన్నట్లుగా కెసిఆర్ ప్రవర్తన ఉందన్నారు. కృష్ణ జలాలతో సెంటిమెంట్‌ను రగిల్చటనాకి కెసిఆర్ చేస్తున్న ఎత్తుగడలు పనిచేయవన్నారు. ప్రజలు ఓట్లు వేసి అసెంబ్లీ కి పంపిస్తే అసెంబ్లీకి వెళ్లకుండా నల్లగొండ సభపేరుతో రాజకీయాలు చేయటం సిగ్గుచేటన్నారు. ప్రజల కోసం ఎంతదూరమైన కొట్లాడటానికి ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని నిజాయితీతో నిబద్ధతతో తెలంగాణ హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 24గంటలు పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు



చైతన్య వంతులని కెఇఆర్ గారడి మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, నాయకులు ఆడెపు రమేష్, సాగి శ్రీధర్‌రావు, లింగాల కుమార్, ఎంపిటిసి శివశంకర్, మంథని మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షుడు బండారి ప్రసాద్, చొప్పరి శేఖర్, బాద్రపు శంకర్, కుక్క రవి, జంగిలి కుమార్, ఇనుగంటి రామ్మోహన్‌రావుతో పాలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయాకులు శాలువతో సన్మానించారు.

# మంథని వార్త

## కరాటేలో ప్రతిభ కనభర్చిన మంథని విద్యార్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని షాటోకాన్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు పతకాలు సాధించారు. వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి భవన్‌లో జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో మంథని షాటోకాన్ కరాటే విధ్యార్థులు పాల్గొనగా వారికి 4గోల్డుమెడల్స్, 1 సిల్వర్ మెడల్ సాధించారు. కటా, కుమతి విభాగంలో ప్రతిభ కనభర్చిన బీర ఆదిత్య, తేజ, బ్లాక్ బెల్టు కటా విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించారు. ఆల్ కలర్ బెట్ కుమతి విభాగంలో ఒర్సు శుశృత్, ఆత మ్కూరి అన్షు కుమతి విబాగంలో గోల్డు మెడల్ సాధించగా, నివాస్ సిల్వర్ మెడల్ సాధించారు. కరాటే పోటీలో ప్రతిభ కనభర్చిన విద్యార్థులను షాటోకాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, సీనియర్ మాస్టర పర్శ బక్కయ్య, శంకర్‌గౌడ్, కోచ్ కోంద్ర నాగరాజు అభినందించారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా రాపల్లి ఉమా సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వెల్గటూర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొక్కుల శ్వేత కోరుట్ల-2 పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో ఇబ్రహీం పట్నంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రాపల్లి ఉమాసాగర్ వెల్గటూర్ పోలీస స్టేషన్‌కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా సాగర్ మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, మండలంలో ఎక్కడైనా అసాంఘీక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు కుర్చీలను అందజేసిన నేతాజీ యూత్ సభ్యులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేటలోని అంగన్‌వాడీ రెండవ కేంద్రంలో చిన్నారులకు సౌకర్యవంతంగా ఉండే 15 చిన్న కుర్చీలను గ్రామానికి చెందిన నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర, టీచర్ గంగా, నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు హరీష్, ఉపాధ్యక్షులు అభిషేక్, సభ్యులు చక్రధర్, అభినయ్ పాల్గొన్నారు.

## వైభవంగా మార్కాండేయ జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని మార్కండేయ దేవాలయంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఇట్టికార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎఎంసి చైర్మన్ రాజేశ్, పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు నక్క రాజేంధర్, ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, ఉపాద్యాక్షులు, వేముల నరేష్, గాజుల గణేష్, పద్మశాలి సంఘం నాయకులు చంద్రయ్య, కొంక రామచందర్, ప్రభాకర్, వేముల శంకర్, వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్న నేషనల్ అవార్డు అందుకున్న చుక్క గంగారెడ్డి

ఉద్యమాల జర్నలిస్టుకు గొప్ప గుర్తింపు

బుగ్గారం,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి సేవా రత్న నేషనల్ అవార్డు 2024ను అందుకున్నారు. ఆంద్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఫిబ్రవరీ 11 ఆదివారం సాయంత్రం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్స రెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు. సుబ్రమనియన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యంయం గౌతమ్‌ల చేతుల మీదుగా చుక్క గంగారెడ్డికి సేవారత్న నేషనల్ అవార్డునె అందజేశారు. ప్రముఖ సీని, గేయ రచయిత, ప్రజాకవి, గాయకుడు మిట్టపల్లి సురేంధర్, బహుజన సాహిత్య అకాడమీ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ జి. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు యంయం గౌతమ్, బాదె వెంకటేశం, తాటికంటి అయిలయ్య, వంగ కుమారస్వామి, వై. రవీంద్రప్రసాద్, ముక్కెర సంపత్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## మల్యాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అబ్ధుల్ రహీం

మల్యాల, ప్రభాత వార్త:



ఇటీవల జగిత్యాల జిల్లాలో భారీ ఎత్తున ఎస్ఐ ల బదిలీలు జరుగగా అందులో మల్యాల ఎస్ఐ - 1 తీగల అశోక్ కూడా బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో అబ్దుల్ రహీం ను మల్యాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలబడ్డాయి. ఈ మేరకు సోమవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా అబ్ధుల్ రహీం బాధ్యతలను చేపట్టారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో కృషి చేస్తానని అన్నారు.

## పేదలకు ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ పరిధి రాంనగర్ లో సామవారం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అద్యక్షుడు చిలువేరు స్వామి వారి సోదరుడు వెంకటేశం మనవడు ధార్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి మనమని చేతులమీదుగా పేదలకు 20 మందికి బిర్యాని ప్యాకెట్స్ పంపిణీ చేశారు. తన మనవని పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ధార్విక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశిర్వదించారు.



# పివికి భారతరత్న ప్రకటించడం హర్షనియం

## - జిల్లా అధ్యక్షులు సామల లక్ష్మి నర్సయ్య



చొప్పదండి ప్రభాతవార్త: స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహరావు కు భారతరత్న అవార్డును ప్రకటించడం హర్షనీయమని తెలుగు బాష పండిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సామల లక్ష్మినర్సయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండిలో ఆదివారం సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశం నుండి ప్రధానమంత్రిగా ఎంపికైన పివి నర్సింహరావు తెలుగు జాతి గౌరవాన్ని దేశం నలుమూలల చాటినారని అన్నారు. బహుబాషా కోవిదులుగా పండితులుగా రాజకీయవేత్తగా సంఘ సంస్కరణల వ్యక్తిగా దేశాన్ని క్లిష్ట పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థలను బలపరిచిన వ్యక్తిగా పేరుపొందిన పివినర్సింహరావు భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకృతి ప్రకటించడం హర్షనియమని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ దానికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెల ుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రేమ సాగర్, రాష్ట్ర కోశాధికారి మల ్లేశం, నాయకులు నాగం ాజు, విజయ్, తిరుపతి, అరు ణ,క ళావతి, తదితరులు పాల్గొ న్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ఐడి కార్డ్సు వితరణ

చొప్పదండి ప్రభాతవార్త: ఎంపి యుపిఎస్ రేవెల్లి పాఠశాలలో సోమవారం ఆవునూరి శివ లక్షెట్టిపేట నివాసి విద్యార్థులకు ఒక జత స్పోర్ట్స్ దుస్తులు, ఐడి కార్డ్సు ను వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఎంఇఒ గా వేణుకుమార్ ముఖ్య అథితిగా హజరై విద్యార్థులకు దుస్తులు ఐడి కార్డ్సు అందించారు. హెచ్ఎం సిరిపురం ఆనందం దాత తల్లి లింగమ్మను శాలువాతో సన్మానించి అభినందించారు. యూటీఎఫ్ జిల్లా అద్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడికి దాత శివ తార్కానంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమ్మ, మాజీ ఉపసర్పంచ్ కొమురయ్య, మాజీ విద్యా కమిటి చైర్మెన్ అంజయ్య, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్



బాబు, దాత శివ చెల్లెలు లావణ్య, వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటేలో పథకాలు సాధించిన లిటిల్ ఐలాండ్ విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త: 9వ తెలంగాణ రాష్ట్ర జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షాటోకాన్ కరాటే చాంపియన్ షిప్ 2024 నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన టోర్నమెంట్‌లో లిటిల్స్ ఐలాండ్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పోటీలో పాల్గొని మూడు గోల్డ్‌మెడల్ మూడు సిల్వర్ మెడల్స్, మూడు బ్రాంజ్ మెడల్స్, మూడు బ్లాక్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులను చొప్పదండి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగ ప్రకాష్‌గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్ విద్యార్థిని విద్యార్థులను శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ సుంకె రాజును అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు తనను తాను రక్షించుకోవడానికి కరాటే చాలా ఉపయోగపడుతుందని, ముఖ్యంగా



అమ్మాయిలకు కరాటే చాలా ఆవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా ఆవార్డు అందుకున్న మల్లికార్జున్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని దేశాయిపేట గ్రామానికి చెందిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మల్లికార్జున్ రెడ్డి జిల్లా నుండి మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా ఆవార్డును అందుకున్నారు. ఈ మేరకు సూర్యపేట జిల్లాలోని గడ్డిపల్లిలోని కృషి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన రైతు సదస్సులో ఈయనకు ఈ ఆవార్డును డా. ఉద్దం సింగ్ గౌతమ్, డా. షేక్ ఎన్‌మీర ప్రధానం చేశారు. ఆవార్డు స్వీకరించిన గౌతమ్ మల్లికార్జున్ రెడ్డి



మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

# ప్రజాహిత యాత్రను విజయవంతం చేయాలి

## జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ

గంభీరావుపేట, ప్రభాతవార్త: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ప్రజాహిత యాత్ర నిర్వహిస్తున్న ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. హిందూ హృదయ సామ్రాట్ బండి సంజయ్ యాత్ర మంగళవారం మండలంలో గంభీరావుపేట మండలంలో ప్రవేశించనున్నట్లు వివరించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు,



ప్రజలు స్వాగతం పలికి యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్, లక్ష్మిపురం రాజుగౌడ్, లక్కిరెడ్డి రాజిరెడ్డి, మాండ్ల లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# ఎంపీడీఓకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బదిలయిన గంభీరావుపేట మండల అభివద్ధి అధికారి శ్రీనివాస్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయానికి చెందిన సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మార్కండేయ శోభ యాత్ర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో మార్కండెయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ దేవాలయంలో ఉదయం మహాగణపతి పూజ,నవగ్రహారాధన, అంజయనేయ స్వామికి చందనాభిషేకం నాగవల్లి వత్రార్చన హారతి నిరన్వహించారు. ఉదయం 9.30 నిమిషలకు పద్మావతి అమ్మవారికి ఒడిబియ్యం10.30 రుద్రసహిత మార్కండేయ యజ్ఞం,పూర్ణహుతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి శోభ యాత్ర,పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. పిల్లలు,మహిళలు నృత్యాలు ప్రజలను అలరించాయి. శోభ యాత్రలో పద్మశాలి కుల బంధువలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. శోభా యాత్రలో నాస్కాబ్ చైర్మన్ కోండూరి రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు జిందం చక్రపాణి, గుడూరి ప్రవిణ్, కాంగ్రెస్ పార్టీ మాజి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాముని వనిత, గుడ్ల మంజుల, తార,పద్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయండి అని రైతు,కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం నర్సంపేటలోని ఎంసిపిఐ(యు) కార్యాలయంలో రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రైతు,కార్మిక సంఘాల నాయకులు పంజాల రమేష్, భూక్య సమ్మయ్య, గోనె యువరాజ్, ఎలకంటి రాజేందర్, నగెల్లి కొమురయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్ మిత్రులైన ఆధాని, అంబానీలకు అప్పచెప్పాడని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ అమ్మకానికి పెట్టి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచాడని,దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి,నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బ తీశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కె.రవి, అనంతగిరి రవి, ఎండీ మసుక్, ఎం,గోవర్ధన చారి, సదానందం, భీమాగాని మల్లయ్య,సాంబయ్య, రాజు, బి.కుమారస్వామి,నరసంహా రాములు, గణేష్, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మార్కెట్ పరిస్థితుల డిమాండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని ఐటిఐ కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే మేడారం జాతర ప్రత్యేక బస్ షెల్టర్ పాయింట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఐటిఐ పరిశీలన సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, ఐటిఐ ల్యాబ్‌లు, అక్కడి వసతులు, మార్కెట్‌లో ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై కలెక్టర్ ఐటిఐ ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడారు. మార్కెట్‌లో ఉపాధి అవకాశాలు లభించి, మంచి స్థాయికి చేరుకునేందుకు మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని అన్నారు.అ నంతరం జిల్లా కలెక్టర్ ఐటిఐ ప్రాంగణంలో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటు చేయబోయే మేడారం జాతర ప్రత్యేక బస్ షెల్టర్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఐటిఐ ప్రిన్సిపాల్, ఆర్టీసీ సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# వసతి గృహాలలోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి





## వెల్ఫేర్స్ హాస్టల్స్,రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు అధైర్య పడకుండా ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వసతి గృహాలలోని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.ప్రతి మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లను విజిట్ చేయాలని,అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ ,బిసి,మైనార్టీ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,స్పెషల్ ఆఫీసర్స్‌లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళ్లల నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్లను,రెసిడెన్షియల్ స్కూళ్ల వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసామని,కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని,మిగితా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.ప్రతి మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లను తప్పకుండా సందర్శించాలని విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్‌లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు.హాస్టళ్లలో ఎం జరుగుతుంది. అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్లీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత,మోటివేషన్ తరగతులు,విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు,స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు.చిన్నచిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని,అలా జరుగకుండా హాస్టల్స్‌లోపిల్లలకు ఏదైనా సమస్య ఉంటే వార్డెన్లతో షేర్ చేసుకోవాలని వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పెట్రోల్ బంక్‌లలో సిసి కెమారలు ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎస్పి అఖిల్ మహజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి పెట్రోల్ బంకులలో సిసి కెమారలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ పెట్రోలు బంకులు యాజమానులు,నిర్వహకులకు సూచించారు. పెట్రోలు బంకుల యాజమానులు,నిర్వహకులతో సిసి కెమారాల ఏర్పాటు అవగాహన కార్యాక్రమంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రతిరోజు బంక్‌లకు వాహనదారులు పెట్రోలు నిమిత్తం ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని అందువలన పబ్లిక్ సేఫ్టి యాక్ట్ కింద హై రెజల్యూషన్,నైట్ విజన్ కలిగిన సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నేరాలను నియత్రించడానికి సిసి కెమారలు ఉపయోగపడుతుందని అన్నారు.ఏదైన ప్రమాదాలు సంఘటనలు జరిగిన త్వరగా గుర్తించవచ్చుని అన్నారు. పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోలు ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్‌లలో పోయావద్దని సూచించారు.చట్టాన్ని ఉల్లగించిన బాటిల్స్‌లలో పెట్రోలు పోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బంక్ లైసెన్స్ రద్దుకు సిపారుసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి హెచ్చరించారు.బంకులలో ఫైర్ సేఫ్టీ సంబందించిన నిబందనలు తప్పకుండా పాటించాలని సబ్ డివిజన్ అధికారులు ప్రతి మూడు నెలల కొకసరి తనీఖిలు నిర్వహిస్తారని నిబందనలు తప్పకుండా పాటించాలని అన్నారు.సిపిఆర్ ప్రథమ చికిత్స శిక్షణ ఇవ్వడం జరిగిందని,రెండవ దశలో మళ్లి శిక్షణ ఇవ్వడం జరగుతుందని అన్నారు. రహదారుల వెంబడి ప్రమాదాలు జరిగిన సమయాలల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిని అన్నారు. ఈ అవగాహన కార్యాక్రమంలో డిఎస్పిలు ఉదయ్ రెడ్డి,నాగ్రేంద చారి,టౌన్ సిఐ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



# జిఎం ఆఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ జిఎం ఆఫీస్ బిల్డింగ్‌లోని అన్ని డిపార్ట్‌మెంట్‌లను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపార్ట్‌మెంట్‌లలో పని చేస్తున్న ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి, వారి వారి డిపార్ట్‌మెంట్‌లలో నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్‌లలో విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డిపార్ట్‌మెంట్‌లలో పనులను పెండింగ్ లేకుండా వేగంగా నిర్వహించాలని, సరైన సమయంలో వారికి కేటాయించిన పనులను పూర్తి చేయాలని తెలిపారు. జిఎంతోపాటు అధికారులు ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పిఓ బంగారు సారంగపాణి తదితరులున్నారు.



# నేడు మేడిగడ్డకు సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రత్యేక బస్సులలో నేడు కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డను సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్యేలు సందర్శించనున్నారు. ఉదయం 10గంటలకు అసెంబ్లీ ప్రారంభం కాగానే, 10.15 వరకు అసెంబ్లీలో పాల్గొన్న అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలిసి మేడిగడ్డకు బయలు దేరుతారు. అసెంబ్లీ నుంచి బస్సులలో మేడగడ్డకు వెళ్లనున్న వారు 3గంటల వరకు కాళేశ్వరం చేరుకోనున్నారు. 2గంటల పాటు సైట్ విజిట్, అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందని, 5గంటలకు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరనున్నారని తెలిసింది.

## యువత నైపుణ్యం పెంపొందించేలా

# టాస్క్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యువతలో నైపుణ్యం పెంపొందించుటకు టాస్క్ సెంటర్ ఏర్పాటు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్క్ సిఈఓ శ్రీకాంత్ సిన్హాతో కలిసి టాస్క్ సెంటర్ ఏర్పాటు కోసం అనువైన ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం, పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య సమన్వయం తీసుకు రావడానికి టాస్క్ సెంటర్ దోహద పడుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ ఎదురుగా గల బస్టాప్‌లో ఉన్న విద్యార్థులలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ పర్యటనలో కలెక్టర వెంట టాస్క్ మెనేజర్‌లు ప్రదీప్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెనేజర్ గంగ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నిర్ణిత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ - ప్రజావాణిలో 41 దరఖాస్తుల స్వీకరణ





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 41 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తుదారుడికి తగిన సమాచారం అందించి పరిష్కరం చూపలని అన్నారు.

**దివ్యాంగుడి వద్దకు వెళ్లి...** సిరిసిల్ల పట్టణం బివైనగర్ చెందిన దివ్యాంగుడు కస్తురి పోశెట్టి ప్రజావాణికి రాగా కలెక్టర్ అతడి వద్దకు వెళ్లి దరఖాస్తు స్వీకరించారు. సమస్య పరిష్కరానికి సంబంధిత అధికారులను అదేశించారు. ఈ ప్రజావాణి కార్యాక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

**- పోల్డింగ్ యంత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాలకు చెందిన జక్కని హేమంత్ తయారు చేసిన బట్టల పోల్డింగ్ యంత్రంను సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,అదనపు కలెక్టర్ గౌతమి పరిశీలించారు. అనంతరం హేమంత్‌ను కలెక్టర్ అభినందించారు.